షేవింగ్-కటింగ్ కిట్లు అందజేత



నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం నాయీ బ్రాహ్మణులకు షేవింగ్-కటింగ్ కిట్లను బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అందజేశారు. నాయీ బ్రాహ్మణులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో నీలం పద్మా వెంకటస్వామి, ఎం.ఏ.ఎజాజ్, ఎండి.జైనుద్దీన్, ఎగిడి యాదగిరి,కూళ్ల నరసింహులు, కలకుంట్ల లోకేష్, సుంకరి విక్రమ్ ,ఎండి బాబా,నాయి బ్రాహ్మణులు శివ, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 08 ఫిబ్రవరి 2023

పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య కోరారు. మండలంలోని ఎస్. లింగోటం గ్రామంలో దివిస్ పరిశ్రమ యాజమాన్యం ఉచిత పశువైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ పృథ్వీరాజ్ పశువులకు వైద్య పరీక్షలు చేశారు.ఉచితంగా పశువులకు అవసరమైన మందులు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివిస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మూడవరోజు కీలక ఘట్టం

- వైభవంగా స్వామివారి చంద్ర పట్నం
- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి జగదీష్ రెడ్డి దంపతులు
- భక్త'జన' జాతర
- వసతుల కల్పనలో వైఫల్యాలు
- ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల తిప్పలు
- ఇబ్బందులో భక్తులు



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలోనే రెండవ అతిపెద్ద జాతరగా వాసికెక్కిన దురాజ్‌పల్లి పెద్దగట్టు శ్రీలింగమంతులస్వామి జాతరకు మూడోరోజు కూడా భక్తులతో హోరెత్తింది. మంగళవారం సంప్రదాయం ప్రకారం చంద్రపట్నం వేసి స్వామివారి కల్యాణం నిర్వహించారు.భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు బారులుతీరారు.రాత్రి వరకు సుమారు 5 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.యువత, విద్యార్థులు కూడా పెద్దఎత్తున వచ్చి దైవదర్శనం చేసుకున్నారు. శివనామస్మరణంతో భక్తులు కొప్పెర మధ్య గరుడ దీపంతో వచ్చి మొక్కులు చెల్లించారు. పెద్ద ఎత్తున భక్తులు గొర్రెపొట్టేళ్ల, మేకపోతులను బలిచ్చారు.తెలంగాణలోనే రెండవ అతిపెద్ద జాతరగా వాసికెక్కిన దురాజ్‌పల్లి పెద్దగట్టు శ్రీలింగమంతులస్వామి జాతరకు భక్తులు లక్షలాదిగా తరలివస్తూనే ఉన్నారు.జాతరలో లక్షల సంఖ్యలో భక్తులు గట్టుకు చేరడంతో ఆ ప్రాంతమంతా జనసంద్రాన్ని తలపించింది. ప్రతి రెండేళ్ల కోసారి జరిగే లింగమంతుల జాతరకు రెండవరోజైన సోమవారమే భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చిన విషయం తెలిసిందే.కాగా ఈ సారి అందుకు భిన్నంగా సోమవారానికి తీసిపోని రీతిలో భక్తులు తరలివచ్చారు. జాతరలో భాగంగా లింగమంతులస్వామి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. జాతరకు వచ్చిన భక్తులు కళ్యాణాన్ని తిలకించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం దేవరపెట్టె వద్ద యాదవ పూజార్లు చంద్రపట్నం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్‌తో పాటు కులస్తులు, పూజారులు గుట్టపైన చంద్రపట్నం పూజాతంతు నిర్వహించారు.విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత కుటుంబ సభ్యులు లింగమంతుల స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రద్దీ తగ్గుతుందని భావించినప్పటికి అదే రీతిన కొనసాగడంతో అధికారులు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టారు. రద్దీ అధికం కావడంతో ఆలయం వద్ద క్యూలైన్‌లో భక్తులను నియంత్రించడం పోలీసులకు కష్టసాధ్యమైంది.

చంద్ర పట్నం....

బియ్యం పిండి, పసుపు కలిపిన పదార్థంతో ఆలయాల ఎదుట ముగ్గు వేసి నాలుగువైపులా ముంత గురుగులు పెట్టి దీపాలు వెలిగించారు.జాతరలో కీలకమైన 'చంద్రపట్నం' తంతు వైభవంగా జరిగింది. తొలుత పసుపు, బియ్యం పిండి, కుంకుమతో ఆలయ ఆవరణలో ఆకర్షణీయంగా చంద్రపట్నం వేసి దేవరపెట్టెను ప్రతిష్ఠింపజేశారు. అనంతరం లింగమంతులస్వామి, మాణిక్యమ్మ కల్యాణ మహోత్సవాన్ని యాదవ పూజారులు సంప్రదాయరీతిలో పూర్తి చేశారు.కల్యాణ తంతు కనుల పండువగా సాగింది.

వరుడు లింగమంతుల స్వామి.... వధువు మాణిక్యమ్మ...

వరుడు లింగమంతుల స్వామి తరపున మెంతబోయిన వంశీయులు, వధువు మాణిక్యమ్మ తరపున మున్న వంశంవారు పరిణయ వేడుకలో పాల్గొన్నారు.దేవరపెట్టె పూజారులుగా తండు వంశీయులు కల్యాణాన్ని దగ్గరుండి పూర్తి చేయించారు.పోతురాజు, భైరవుడి వేషధారణలో ఇరువర్గాలవారు సంప్రదాయ పద్ధతిలో కత్తులు, కటారులు తిప్పి స్వామికి మొక్కులు చెల్లించారు. మహిళలు బోనమెత్తి భక్తి పారవశ్యంతో నృత్యాలు చేయగా.. పురుషులు భేరీల మోతలు, గజ్జెల చప్పుళ్లు చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భారీగా జనాలు రావడంతో జాతర ప్రాంతంలో వెలసిన దుకాణాలన్ని కిటకిటలాడాయి. సుదూర ప్రాంతాల నుండి సోమవారం గట్టుకు వచ్చిన భక్తులు మంగళవారం వెనుదిరగడం దర్శనమిచ్చింది.

నేడు నెలవారం..

బుధవారం జాతరలో భాగంగా నెలవారం వేడుక నిర్వహించనున్నారు.దిష్టిపూజ రోజు పెట్టిన దేవరపెట్టెను



తొలగించి గట్టు సమీపంలోని కేసారం గ్రామానికి తీసుకెళ్లి వచ్చే జాతరకు తీసుకొస్తారు. ఐదో రోజు... మూల విరాట్ అలంకరణకు ఉపయోగించే మకరతోరణం తొలగిస్తారు. దీంతో ఐదురోజుల పాటు జరిగే పెద్దగట్టు జాతర ముగుస్తుంది. శంభ లింగా అంటూ ఐదు రోజుల పాటు స్వామివారిని పూజించిన లింగమంతుల తిరిగి తమ తమ స్వగ్రామాలకు పయనమవుతారు. అనాదిగా సాంప్రదాయంగా, లింగమంతుల ఆచారంగా వస్తున్న పెద్దగట్టు జాతరలో మొక్కులు చెల్లించి రెండేళ్ల తర్వాత మరోమారు ఇంతే ఘనంగా జాతరకు వస్తామని లింగమంతుల స్వామి కి చెప్పి మరీ వెళ్తారు. ఐదు రోజులపాటు కొండకోనల్లో ఆటపాటలతో భేరీల చప్పుళ్లతో, ఆ లింగమయ్య నామస్మరణలో భక్తులు ఆనందపారవశ్యంతో పెద్దగట్టు జాతర నిర్వహిస్తారు.

వసతుల కల్పనలో విఫలం...

జాతరకు లక్షలాదిమంది భక్తులు, సందర్శకులు తరలి వస్తారని ముందే అంచనా ఉన్నా జిల్లా స్థాయి అధికారులు సరైన వసతులు కల్పించలేదు.ఐదు రోజుల పాటు జరిగే పెద్దగట్టు జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.గట్టుపైన భక్తులు స్నానాలు చేసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వాటర్‌వాల్స్ కొద్ది మందికే సరిపోయాయి.కొద్దిసేపు వాటర్ వాల్స్ లో నీళ్ల రాకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. కోనేరులో మునిగి కొందరు స్నానాలు చేశారు.అక్కడి చెరువు నీళ్లల్లోనే భక్తులు స్నానాలు చేయాల్సి వచ్చింది. భక్తులు బట్టలు మార్చుకునేందుకు వసతుల్లేకపోవడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండ తీవ్రత బాగా ఉండడంతో పిల్లలు, వృద్ధులు, సొమ్మసిల్లిపోయారు. మంచినీళ్ల వసతి కూడా సరిగ్గా లేకపోవడం వల్ల భక్తులు ఇబ్బందులు పడ్డారు. వాటర్ సప్లయి చేయించినా అవి భక్తుల అవసరాలకు సరిపోలేదు. గట్టు చుట్టూ దుమ్ము, ధూళితో ఇబ్బందులెదురయ్యాయి.

పురపాలక సంఘం పనులు భేష్...

గుట్ట కింది భాగంలో మున్సిపల్ కమిషనర్ రామాంజనేయ రెడ్డి నేతృత్వంలో పారిశుధ్య నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు చేయించారు.జెట్టింగ్ మిషన్ ద్వారా రక్తపు మరకలు కనిపించకుండా శుభ్రం చేశారు.అదేవిధంగా పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇది కాక శానిటైజర్స్ గుర్తించిన ప్రాంతాలలో ఉంచారు. ఎప్పటికప్పుడు కమిషనర్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

ట్రాఫిక్ ఆంక్షలతో తిప్పలు....

జాతరకు లక్షలాది మంది భక్తులు రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులేర్పడ్డాయి.రెండు రోజుల పాటు ఎన్‌హెచ్-65పై భక్తులు అవస్థలు పడ్డారు.అయినా సరే వాహనాల్ని జాతర జరిగే ప్రాంతం నుంచే వదలడం వల్ల ట్రాఫిక్ స్థంభించి గట్టుకు చేరుకోడానికి గంటల సమయం పట్టింది. వందలాది మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినా వాహనాల్ని, భక్తుల్ని నియంత్రిచడంలో ఇబ్బందులేర్పడ్డాయి. పార్కింగ్ పాయింట్స్ గుర్తించినా వాహనాల్ని ఎక్కడ పెట్టించాలో శ్రద్ధ చూపలేదు. పైగా చార్జీలు వసూలు చేయడంతో అన్ని వాహనాలు గట్టు వరకు వెళ్లేందుకు తీసుకురావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.రోడ్డు కు ఇరువైపులా వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలం గా మారింది. జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ జాతర వద్ద భద్రతా వద్ద ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భక్తుల నిలువు దోపిడీ...

జాతరకు వచ్చిన భక్తుల్ని నిలువు దోపిడీ చేశారు. వేలం పాటలు పాడిన వస్తువుల విక్రయాల్లో అధిక ధరలు వసూలు చేశారు. కొబ్బరికాయ రూ.30 అమ్మాల్సి ఉండగా రూ.50 నుండి రూ.80 వరకూ విక్రయించారు.భారీగానే కొబ్బరి



కాయలు అమ్ముడుపోయి ఉంటాయి. ఆర్టీసీ సంస్థ సూర్యాపేట బస్టాండ్ నుండి జాతర స్థలానికి రూ.30 వసూలు చేసింది.సాధారణ సమయంలో రూ.6 మాత్రమే చార్జీ వసూలు చేస్తారు.ఆట వస్తువులు, తినుబండారాలు, ఎగ్జిబిషన్ విషయంలోనూ విపరీతమైన ధరలు వసూలు చేసినా నియంత్రించని పరిస్థితి ఉంది.ప్రధానంగా కొంతమంది అధికారులకు పెద్దగట్టు జాతర పై అవగాహన లేకపోవడంతో అడుగడుగునా వైఫల్యాలు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నాయి

సీసీటీవీని పరిశీలించిన మంత్రి

దురాజ్‌పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతరలో



పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సీసీటీవీ కెమెరా విజువల్స్ ద్వారా జాతర భద్రతను మంత్రి జగదీశ్‌రెడ్డి పర్యవేక్షించారు.ఆయన వెంట ఎస్పీ రాజేంద్రప్రసాద్,డీఎస్పీలు,సీఐలు, స్థానిక అధికారులు, సిబ్బంది ఉన్నారు.

జాతరలో ఏటీఎం ఏర్పాటు..

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మొబైల్ ఏటీఎంను జాతరకు వచ్చే భక్తులు, ఉద్యోగులు, పోలీస్ అధికారులు కోసం ఏర్పాటు చేశారు.దురాజ్‌పల్లి వద్ద గల ఆర్టీసీ బస్టాండ్ వద్ద మొబైల్ ఏటీఎం వాహనం మరో రెండు రోజులు అందుబాటులో ఉంటుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు సూర్యాపేట బ్రాంచి మేనేజరు ఎస్‌కె.అలీమొద్దీన్ తెలిపారు.

భువనగిరి మున్సిపాలిటీలో ముసలం

- మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లపై అవిశ్వాసస తీర్మానం
- కలెక్టర్‌కు అవిశ్వాస పత్రం అందజేత
- 19 మంది కౌన్సిలర్లు సంతకాలు
- 15 రోజులుగా ప్రయత్నాలు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీలో ఎట్టకేలకు అవిశ్వాస ముసలం సఫలమైంది. మున్సిపల్ చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లపై కౌన్సిలర్లు అవిశ్వాసం తీర్మానం లేఖను కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు.

మున్సిపాలిటీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య లపై ప్రతిపక్షంతో పాటు ఇద్దరు పాలక పక్షం కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సత్పతి పమేలాకు 19మంది కౌన్సిలర్లు సంతకాలతో మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 37కింద అవిశ్వాస (నోటీసు) పత్రం అందజేశారు. సుమారు 15రోజులుగా లోపాయికారిగా చర్చలు జరిగాయి. 10మంది కాంగ్రెస్,7 గురు బిజెపి, ఇద్దరు పాలకపక్షం బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఉన్నారు.

35మందికౌన్సిలర్లు.ఇద్దరు ఎక్స్ ఆఫీషియల్స్

మున్సిపాలిటీ లో 35మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇద్దరు ఎక్స్ ఆఫిషల్స్ లు ఉన్నారు. వీరిలో17 మంది అవిశ్వాస సంతకాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ 10మంది కౌన్సిలర్లు, ఈరపాక నరసింహ, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పచ్చల హేమలత, వడిశేర్ల లక్ష్మి, పడిగల రేణుక, తంగళ్ళపల్లి శ్రీవాణి, నజీమా నసీరుద్దీన్, పోత్నక్ ప్రమోద్ కుమార్, కోళ్ల దుర్గాభవాని, కైరం కొండ వెంకటేశ్వర్లు, బిజెపి 7గురు మాయ దశరథ, రత్నాపురం బాలరాం, ఉదయగిరి విజయకుమార్, జె. కవిత, ఉదరి లక్ష్మీ ఎన్. సుమ, బుర్ర రాకేష్, బిఆర్ఎస్ అసంతృప్తివాదులు ఇద్దరు ఖాజా అజీముద్దీన్, కుశంగల ఎల్లమ్మఉన్నారు.

తెరమీదకి ప్రాంతీయ వాదం

భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లపై పెట్టిన అవిశ్వాసంలో ప్రాంతీయ వాదం తెరపైకి వచ్చింది.భువనగిరి పట్టణంలో 32 మంది కౌన్సిలర్లు ఉన్నా పట్టణానికి చైర్మెన్, లేక వైస్ చైర్మెన్లలో ఒక్క పదవి ఇవ్వలేదన్న పట్టణ ప్రజల అసంతృప్తి తో తాము భాగస్వాములు అయినట్లు అవిశ్వాస కౌన్సిలర్లు పేర్కొంటున్నారు.

బిఆర్ఎస్ లో మరికొంతమంది అసంతృప్తివాదులు

బీఆర్ఎస్ పార్టీతో పోటీ చేసి గెలిచిన ఖాజా అజీముద్దీన్, కుశంగల ఎల్లమ్మలు అవిశ్వాసం పై సంతకాలు పెట్టారు. వీరితోపాటుపట్టణంలోని హనుమాన్ వాడ, హుసేన్ బాద్ కు చెందిన ఇద్దరు కౌన్సిలర్ తో పాటు నలుగురు కౌన్సిలర్లు అసంతృప్తి తో ఉన్నట్లు సమాచారం. వారినిఅటువైపు పోకుండా బుజ్జగించినట్లు తెలిసింది. బిఆర్ఎస్ లో కౌన్సిలర్ ఎన్నికైన వారు గతంలో టిఆర్ఎస్ లో ఉండి జిట్టా బాలకృష్ణారెడ్డికి ప్రముఖ అనుచరులుగా ఉన్నారు. అందులో కుశంగల రాజు కాంగ్రెస్లో చేరిన మున్సిపల్ ఎన్నికలముందు టిఆర్ఎస్ లో చేరారు. ఖాజ అజిమొద్దిన్ తో పాటు కశంగల రాజు బార్య కౌన్సిలర్ ఎల్లమ్మ సంతకాలు చేయడంలో పాతస్నేహంలో భాగంగానే సంతకాలు చేసినట్లు చర్చించుకుంటున్నారు.

చైర్మెన్, వైఎస్‌చైర్మెన్లు అసమర్థులు

పొత్నక్ ప్రమోద్ కుమార్

మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు పట్టణాన్ని పరిపాలించడంలో అసమర్థులు. భువనగిరి పట్టణం పై వీరికి పూర్తిగా అవగాహన లేదు.. కనీసం స్లమ్ ఏరియాలు కూడా తెలియవు. నిధుల కేటాయింపులో, బిల్లులు చెల్లింపులు, పరిపాలన విషయంలో పూర్తిగా విఫలమయ్యారు. పాలకపక్షం సొంత బీఆర్ఎస్ పార్టీలో 17 మందిలో11 మంది అసంతృప్తివాదులు ఉన్నారున

జనం మా వైపు ఉన్నారు.

చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య

భువనగిరి మున్సిపాలిటీ ప్రజలు మావైపు ఉన్నారని, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మెజార్టీ కౌన్సిలర్లు అండ మాకు ఉందని అవిశ్వాసం వీగిపోక తప్పదు. సిద్ధాంతాలను గాలికొదిలి అవినీతికర కాంగ్రెస్‌తో, బీజేపీ కలపడం సిగ్గుచేటు. ప్రతిపక్షం కౌన్సిలర్లులలో కొందరికి కమీషన్లు అందకపోవడంతో అసంతృప్తి పెరిగి అవిశ్వాస ముసలం సృష్టించారు. అవినితి, అక్రమాలు లేని స్వచ్ఛ పరిపాలనతో పట్టణం అభివృద్ధి జరిగింది.. పట్టణం ప్రదాన రహదారి, లింక్ రోడ్డు లు, మురుగునీరు కాల్వలు, బీటి సరఫరా, విద్యుత్ దీపాలు, పారిశు ధ్యం,మొక్కల పెంపకం, శ్మశాన వాటికలకు నిధుల కేటాయింపుజరిగింది.

నెలాఖరులోగా సీసీ రోడ్లను పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో నేటి వరకు మంజూరు చేసిన అన్ని సీసీ రోడ్లు వెంటనే గ్రౌండింగ్ చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల పరిషత్తు అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు,పంచాయతీ రాజ్ ఏఈ. లు, అదనపు ప్రోగ్రాం అధికారులతో అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్,సోషల్ ఆడిట్ రికవరీస్, తెలంగాణ క్రీడా ప్రాంగణం, తెలంగాణకు హరితహారం, బృహత్ పల్లె ప్రకృతి వనాల పనులు, సీసీ.రోడ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలోనూ 25 మంది కూలీలు ఉపాధి హామీ పనికి వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తెలంగాణ క్రీడా ప్రాంగణంలకు మిగిలిన అన్ని గ్రామ పంచాయతీలలో భూములు గుర్తించాలని ఆదేశించారు. భూములు లభించిన చోట వెంటనే పూర్తి చేయాలన్నారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలకు కూడామిగిలిన అన్ని గ్రామ పంచాయతీలలో భూములు గుర్తించాలని,సోషల్ ఆడిట్ కు సంబంధించిన జరిమానాలను క్షేత్ర స్థాయి సిబ్బంది నుండి రికవరీ చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని, జిల్లా పంచాయత్ అధికారి విష్ణు వర్ధన్,పంచాయతీ రాజ్ ఈఈ.తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆడశిశువును విక్రయించిన తల్లిదండ్రులు



- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలపరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన రెండు నెలల ఆడ శిశువును తల్లిదండ్రులు విక్రయించిన సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకెళ్తే.. గ్రామానికి చెందిన గన్నేపాక మహేష్ కవిత దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు ఉండగా గత నవంబర్ నెలలో నల్గొండలోని ప్రభుత్వ ఆస్పత్రిలోమరో ఆడ శిశువుని జన్మనిచ్చింది.ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చి నెల రోజులపాటు గ్రామంలో ఉన్నారు.దంపతులు జనవరి నెలలో మిర్యాలగూడలోని బంధువుల ఇంటికి పాపను తీసుకెళ్లి తిరిగి ఫిబ్రవరి నెలలో స్వగ్రామానికి వచ్చారు. పెద్దపాప చిన్నపాపను నాయనమ్మ వెంకటమ్మ అంగన్వాడీ పాఠశాలకు తీసుకెళ్లడంతో అక్కడున్న టీచర్ పుట్టిన పాప ఎలా ఉందని అడగడంతో వెంకటమ్మ ఆ పాపను మా బంధువులకు ఇచ్చామని చెప్పింది.దీంతో అంగన్‌వాడీ టీచర్ ఆశావర్కర్‌తో కలిసి మహేష్ ఇంటికి వెళ్లి పాప ఎక్కడుందని అడగడంతో మా బంధువులకు ఇచ్చామని చెప్పింది.దీంతో అంగన్వాడీ టీచర్ గ్రామస్తులు కలిసి ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించడంతో అధికారులు మంగళవారం ఐసీడీఎస్ అధికారులు గ్రామంలో మహేష్ ఇంటికి వెళ్లి విచారణ చేపట్టి వివరాలు సేకరించారు.తమకు ఆ పాపను అప్పజెప్పాలనడంతో ఈనెల 11న అప్పగిస్తామని తల్లిదండ్రులు హామీ ఇచ్చారు.దీంతో ఐసీడీఎస్ అధికారి రమణి, నాగమణిలు ఎవరికి అప్పగించవద్దని, అలాచేస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బుద్ధవనం ఒక ఓపెన్‌ఎయిర్ మ్యూజియం



- ప్రముఖ మ్యూజీయాలజి నిపుణులు వీరేందర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ స్థాయిలో నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం ఒక్క ఓపెన్ ఎయిర్ మ్యూజియం అని ప్రముఖ మ్యూజియాలజీ నిపుణులు ఎం.వీరేందర్ అన్నారు.బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆహ్వానం మేరకు మంగళవారం ఆయన బుద్ధవనాన్ని సందర్శించారు. దీనిలో భాగంగా బుద్ధవనంలోని గౌత బుద్ధుని జీవిత చరిత్రను తెలిపే బుద్ధచరితవనం, 40 జాతక కథలు ఉన్న జాతకవనం, శ్రీలంక దేశపు అవకుణ బుద్ధవిగ్రహం ఉన్న ధ్యానవనం, దేశ విదేశీయ స్థూపం నమూనాలతో ఉన్న స్థూపవనం, అపురూపమైన శిల్పకళతో నిండిన మహా స్థూపాన్ని సందర్శించారు.మహాస్తూపం అంతర్భాగంలో జర్మనీ సాంకేతికనైపుణ్యంతో నిర్మించిన 548 పద్మ దళాల నిర్మాణాన్ని, మహాస్థూపంలోని ధ్యానమందిరాన్ని ఆసక్తిగా వీక్షించారు.బుద్ధవనాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన బుద్ధవనం ప్రత్యేకఅధికారి మల్లెపల్లి లక్ష్మయ్య, అధికారులు సుధాన్‌రెడ్డి, క్రాంతిబాబు,శ్యామ్‌సుందర్‌రావు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.వీరికి బుద్ధవనం కన్సల్టెంట్ బౌద్ధ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుద్ధవనం విశేషాలను వివరించారు .వీరితో పాటు బుద్ధవనం డిజైన్ ఇన్‌చార్జి శ్యాంసుందర్‌రావు ఉన్నారు.

యాదవ సోదరులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ -చందూరు

యాదవ సోదరులకు బి ఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం చండూరులోని భవాని ఫంక్షన్ హాల్ లో మర్రిగూడ, నాంపల్లి, మునుగోడు, చండూర్ మండలాల యాదవ సోదరులతో ఏర్పాటు చేసిన గొర్రెల పంపిణీ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ యాదవులకు గొర్రెల కొనుగోలు కోసం వారి అకౌంట్ లలో డబ్బులను ఎలా తీసుకోవాలో యాదవ సోదరులకు వివరించారు. ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వాళ్లే, అమ్మినవారికి చెక్కుని అందజేయాలన్నారు. నేరుగా ఎలాంటి పైరవి లేకుండా లబ్ధిదారులు గొర్రెలను కొనుగోలు చేయవచ్చన్నారు . గొర్రెలు తీసుకువచ్చే క్రమంలో కిలోమీటర్లకు ఎంత డబ్బు అవుతుందో ఆ డబ్బును కూడా తెలంగాణ ప్రభుత్వమే చెల్లిస్తుందనిఅన్నారు. గతంలో ఉన్న ఎమ్మెల్యే గొర్ల కోసం పడ్డ డబ్బులను ఎకౌంట్లలో ఫ్రీజ్ చేయించి మళ్లీ తనకు ఏమాత్రం తెలియదని ధర్నాకు దిగడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో షీప్ అండ్ గోట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ , ఎంపీపీలు, జెడ్పిటిసిలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

- ఎస్పీ కె.అపూర్వరావు

నవతెలంగాణ- నల్లగొండ

ఫౌండేషన్లు ఏర్పాటు చేసి పేద ప్రజలకు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. నూతనంగా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ మునీర్ ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫౌండేషన్ కు ఎల్లప్పుడు పోలీస్ ఆకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు హైమద్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు గాదె నరసింహ, సలహాదారులు జాజాల కృష్ణ, అధ్యక్షులు కంబాల శివ లీల, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల సందీప్, సభ్యులు పల్లె కిషోర్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుంధతి

నవతెలంగాణ- నార్కట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకు నేలా చైతన్య పరచాలని కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుంధతి పేర్కొన్నారు. మండ ల పరిధిలోని చిన్న తుమ్మల గూడెం గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకునే విధంగా సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్లు వినయ్ కుమార్ ,శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత పవర్లూమ్ కార్మికులకు నిరాశ మిగిల్చిన రాష్ట్ర బడ్జెట్

- తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్



నల్లగొండ:రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్లో నామమాత్రంగా 50 కోట్లు మాత్రమే కేటాయించి చేనేత, పవర్ లూమ్ కార్మికులను నిరాశకు గురిచేశారని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దండెంపల్లి సత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్ పై మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో చేనేత బీమా కు మినహా ఇతర ఎలాంటి సంక్షేమ పథకాలు చేనేత సహకార సంఘాల అభివృద్ధి కోసం కార్మికులకు రంగు రసాయనాలు యారో సబ్సిడీ ల కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని అన్నారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా చేనేత పవర్ లూమ్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి బడ్జెట్లో మొండి చేయి చూపడం విచారకరమని అన్నారు. చేనేత, పవర్ లూమ్ కార్పొరేషన్ లను ఏర్పాటుచేసి చైర్మన్ లను నియమించి ఉత్సవ విగ్రహాలుగా ఉంచారే తప్ప వాటి ద్వారా చేనేత, పవర్లూమ్ కార్మికులకు ఉపయోగపడే విధంగా నిధులు లేకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే రాష్ట్ర బడ్జెట్ ను సవరించి చేనేత, పవర్ లూమ్ కార్పొరేషన్లకు 1200 కోట్లు చొప్పున రెండు కార్పొరేషన్లకు 2400 కోట్లు నిధులు కేటాయించి కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చేనేత పవర్లు కార్మిక సంఘాల నాయకులు పెండేం రాములు, గంజి నాగరాజు, కర్నాటి శ్రీరంగం, రాపోలు వెంకన్న మధు తదితరులు పాల్గొన్నారు.



రమేశ్ కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్రిగూడ

ఇటీవల మరణించిన మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తానేదారిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సిరిసాల రమేష్ కుటుంబానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్‌యాదవ్ ద్వారా రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో దళితబంధు జిల్లా డైరెక్టర్ లఫంగి నర్సింహ, ఉపసర్పంచ్ కొండ మహేందర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగినేని యాదగిరిరావు, ఉపాధ్యక్షులు పగిళ్ల శంకర్, ప్రధాన కార్యదర్శి సురిగి సత్తయ్య, ఒట్టి కోటి శేఖర్, ఒట్టి కోటి సత్తయ్య, గంగాధర్ నక్కగిరి ప్రవీణ్, మహేష్, శివ చారి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భాస్కరరావు వివాదాస్పద వ్యాఖ్యలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఇటీవల దామరచర్ల మండలం నర్సాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడే క్రమంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాడని, ప్రతిపక్షాలు మరికొందరు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్‌పై విమర్శలు చేసినప్పుడు "అమలు చేస్తున్న రైతుబంధు, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి తీసుకోవద్దన్నారు.అలాగే కేసీఆర్ వేయించిన రోడ్లపై నడవవద్దని హెచ్చరించారు.న్నం పెట్టిన వారికి సున్నం పెడితే కల్లేపల్లి మైసమ్మ తల్లి చూసుకుంటుందని నర్సాపురం గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటానని,మర్యాద తప్పితే తాను ఎంతకైనా తెగిస్తానన్నారు.నర్సాపురంలో డ్యాన్స్ చేస్తే డ్యాన్స్ ఎలా చేయాలో చూపిస్తానని హెచ్చరించిన వీడియో వైరల్ వైరలై ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

బడ్జెట్‌లో ఏకకాలంలో రుణమాఫీకి నిధులు పెంచాలి

- తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-నల్గొండ

బడ్జెట్‌లో ఏకకాలంలో రుణమాఫీకి నిధులు పెంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.26,831 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ వ్యయ వాల్యూమ్ -2లో వ్యవసాయానికి రూ.20,890 కోట్లు మాత్రమే కేటాయించబడ్డాయని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి చెప్పిన పద్దు పరిశీలించిన అందులో రైతుల రుణ మాఫీకి రూ.6,385 కోట్లు కేటాయించారన్నారు. లక్ష రూపాయలలోపు రుణాలు మాఫీ చేస్తామని 2018 ఎన్నికల్లో హామి ఇచ్చారని కానీ ఈ నిధులతో రైతుల రుణాలు మాఫీ కావన్నారు. ఇప్పటికే అనేక జిల్లాల్లో రైతులు డిఫాల్టర్లుగా మారారని కావున ఏకకాలంలో రుణమాఫీ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. రైతుబంధుకు రూ.15,075 కోట్లు, రైతుబీమాకు రూ.1,589 కోట్లు కేటాయింపు చూపారని ఈ మూడు పద్దుల మొత్తం రూ. 23,049 కోట్లకు చేరుకుంది. ఇక మిగిలింది రూ.3,332 కోట్లు మాత్రమే అని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో పరిశోధనలకుగాని, ప్రకృతివైపరీత్యాల పరిహారం చెల్లింపుకుగాని, హార్టికల్చర్ అభివృద్ధికిగాని పెద్దగా కేటాయింపులు లేదని తెలిపారు. అయిల్ ఫామ్ తోటల పేంపుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి లక్షల ఎకరాలలో వేయిస్తామని, రైతులకు 50 శాతం నుండి 90 శాతం రాయితీ ఇస్తామని ప్రకటన చేసి దానికి తగిన నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణం 171.20 లక్షల కాగా, వాస్తవంగా సాగైంది 194.86 లక్షల ఎకరాలు కాగా ఇందులో 82 శాతం సన్నచిన్నకారు రైతులున్నారనీ రైతు బంధు, రైతుబీమా మినహాయిస్తే మిగిలిన అంశాలకు కేటాయింపులు లేవన్నారు. రైతు బీమాను 18-59 నుండి 18-70 సంవత్సరాలకు వరకు పెంచాలని రైతు సంఘాలు పెద్దఎత్తున ఆందోళనలు చేశాయని కౌలు రైతులకు ఏ పథకం ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో ఆ ప్రతిపాదనలు లేవని ప్రకృతి వైపరీత్యాల పరిహారాన్ని పూర్తిగా మినహాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వ్యవసాయ పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. కల్తీ, నాణ్యతలేని విత్తనాల వలన ఏటా 4, 5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని అన్నారు. పంటల బీమాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిపై పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ బడ్జెట్‌ను రెట్టింపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



సమస్య పరిష్కారం కాకపోతే నా దృష్టికి తీసుకురండి

- ప్రజలకు అందుబాటులో ఉంటా
- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమస్య పరిష్కారం కాకపోతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ అపూర్వరావు జిల్లా ప్రజలకు అభయమిచ్చారు.మంగళవారం సాయంత్రం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు.రికార్డులను, పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో సిబ్బంది మంచిగా ప్రవర్తించాలన్నారు.వారి సమస్యలను విని పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్‌స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాకపోతే డీఎస్పీని లేకపోతే తనకు సంప్రదించవచ్చునని ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని, అదేవిధంగా ప్రతిరోజు రెండు గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.పిటిషన్‌దారులు ధైర్యంగా తమను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు.పోలీస్‌స్టేషన్లలో క్రైమ్‌రేటు తగ్గించేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు.ముఖ్యంగా పట్టణ కేంద్రాల్లో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కేసులను త్వరత గతంగా ఛేదించి ఆస్తులను రికవరీ చేయాలని ఆదేశించారు.పిటిషన్ దారుల సూచన మేరకు కేసులను నమోదు చేసి సమగ్రంగా విచారణ జరిపి దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లను కౌన్సెలింగ్ ఇస్తున్నామని, వారి ప్రవర్తనను బట్టి రౌడీషీట్లను తొలగిస్తామన్నారు.మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ,ఎస్ఐలు అందుబాటులో ఉన్నారని వారి పనితీరు సంతృప్తికరంగా ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటగిరి, సీఐలు రాఘవేంద్ర, నిగిడాల సురేష్, సత్యనారాయణ, ఎస్ఐ సుధీర్‌కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ కోటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నకిరేకల్ చీమలగడ్డలో హాత్‌సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ-నకిరేకల్

హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా మంగళవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని చీమలగడ్డలో కొనసాగింది. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ప్రజలతో మమేకమై వార్డులో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉన్నదని, చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని , ఇళ్ళు లేని పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు , కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని , నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని , స్వయం ఉపాధి చేసుకునే వారికి బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే స్వయంగా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీనివాస్ యాదవ్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , యండి యూసుఫ్ , చెరుపల్లి సైదులు , పశుపతి , రఘుపతి , బొబ్బలి సైదులు , కొలను మల్లయ్య , సాంబయ్య , సుందర్ , సాయి , పందిరి సతీష్ పాల్గొన్నారు.

పల్లెలను అన్నిరంగాల్లోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

పల్లెలు అన్నిరంగాల్లోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని ఎల్గలగూడం గ్రామంలో నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి రెండు గుంటలు భూమి దానం చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తో కలిసి ఎమ్మెల్యే గ్రామపంచాయతీ భవనం నిర్మాణంకు శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా కృషి చేసినప్పుడే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని అన్నారు . మండలంలోని ఎల్గలగూడం గ్రామనికి 30 లక్షల సీసీ రోడ్లకు 20 లక్షలు కచలాపురం గ్రామంలో 30 లక్షల సీసీ రోడ్లకు, రావిగూడం గ్రామంలో గ్రామపంచాయతీ భవనానికి , మునుగోడు పట్టణంలో ఒక కోటి 50 లక్షల విలువగల సీసీ రోడ్ల , డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. వెలగలగూడెం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి దానం చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటీ స్వామియాదవ్, వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి, మండల అభివృద్ధి అధికారి కే జానయ్య,పి ఆర్ డి ఈఈరఘుపతి,ఏఈ రామకృష్ణ



ఎలగలగూడెం సర్పంచ్ సురిగి చలపతి,కచలాపురం సర్పంచ్ గురుజ అరుణ రామచంద్రం, రావి గూడెం సర్పంచ్ గుర్రం సత్యం, మునుగోడు సర్పంచ్ మిరియాల వెంకన్న, మునుగోడు ఎంపిటిసి ఈద నిర్మల శరత్ బాబు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి తీర్పారి వెంకటేశ్వర్లు, పాల్వాయి గోవర్దన్ రెడ్డి ఈదులకంటి కైలాస్, కట్కూరి లింగస్వామి మిరియాల మధుకర్ రావిరాల కుమారస్వామితదితరులు పాల్గొన్నారు.



ఘనంగా లింగారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కేసాని లింగారెడ్డి 61వ జన్మదిన వేడుకలను మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో పాలశీతల కేంద్రం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి,గుమ్మడవెల్లి సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్, ఉపసర్పంచ్ గంధం సురేష్, మాడుగుల యాదగిరి, ఎంపీటీసీకాశయ్య, అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్, అలుగుల సైదిరెడ్డి,దిండిగల్ అశోక్, బూడిద శ్రీనివాస్‌యాదవ్, దుర్గయ్య, శివ, అశోక్ యాదవ్, వివిధ పత్రికల పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణకేంద్రంలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 84 మంది లబ్దిదారులకు సుమారు 75 లక్షల విలువగల కల్యాణ లక్ష్మి సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు పెళ్లి భారం కాకూడదని సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల జెడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, చిట్యాల తాసిల్దార్ జె శ్రీనివాసులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

నీటిఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

వేసవికాలం సమీపిస్తుండడంతో పట్టణంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి సంబంధిత మున్సిపల్ అధికారులకు సూచించారు. మంగళవారం మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి పట్టణంలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరాకు సంబంధించి విధిగా రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. ట్యాంకులను, పైపులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని సూచించారు. అనంతరం ఎనిమల్ బర్త్ సెంటర్‌ను తనిఖీ చేసి అక్కడ సిబ్బందితో మాట్లాడారు. పట్టణంలోని వివిధ వార్డులలో ఉన్న శునకాలను పట్టుకొని ఆపరేషన్ చేసి విడిచి పెట్టాలని ఆదేశించారు. ఎనిమల్ బర్త్ సెంటర్ ను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం డీఆర్సీ సెంటర్, వర్మి కంపోస్ట్ సెంటర్ ను కూడా తనిఖీ చేశారు. తడి, పొడి చెత్తతో తయారుచేసిన స్వచ్ఛమైన ఎరువును నల్లగొండ మున్సిపాలిటీలో కిలో 10 రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ పరిధిలోని పెరట్లు, తోటలు, ఆగ్రో ఫామ్ లలో స్వచ్ఛమైన సేంద్రియ ఎరువును వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తి గలవారు 7013957178 సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట ఈఈ రాములు, డీఈ వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ దిలీప్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మూర్తిజ, హరితహారం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైస్‌మిల్లులో రేకుల షెడ్డు కూలి ఒకరు మృతి

- ఇద్దరికి తీవ్రగాయాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలోని వసుంధర రైస్ మిల్లులో మంగళవారం సాయంత్రం రేకులషెడ్డు కూలి పడింది.ఈ ఘటనలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సోహైల్ (22) మృతి చెందగా మరో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం....జార్ఖండ్ రాష్ట్రం నుంచి ఉపాధి కోసం 8 మంది ముఠాగా మిర్యాలగూడకు వచ్చారు.వీరిలో నలుగురు పది రోజులుగా వసుంధర రైస్ మిల్లులో షెడ్డు నిర్మాణం పనులు చేస్తున్నారు.కాగా మంగళవారం మిల్లు గోదాం శెట్టర్‌కి అనుసంధానంగా ఏర్పాటు చేసిన ఇనుపపైపులపై నిలబడి రేకులు బిగిస్తున్నారు.ఈ క్రమంలో ఒక్కసారిగా ఐరన్‌ఫ్రేమ్ ఊడి కింద పడింది.ఈ ప్రమాదంలో సోహైల్ (23), బిలాల్‌ల తలలకు తీవ్ర గాయాలు కాగా పట్టణంలోని బాలాజీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.సోహెల్ మృతి చెందగా పోస్ట్‌మార్టం నిమిత్తం ఏరియాస్పత్రికి తరలించారు.బిలాల్‌కు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.మరో కార్మికుడు సైబాజ్ కాలికి తీవ్ర గాయం కాగా జీవీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నెస్పీ క్యాంప్ క్వార్టర్స్ 58, 59 జీవోల ప్రకారం రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నెస్పీ క్యాంపు క్వార్టర్స్‌లో జీవో 58, 59ల ప్రకారం ప్రస్తుతం నివాసం ఉన్నవారికి రెగ్యులరైజ్ చేయాలని ఆ కాలనీవాసులు మంగళవారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 40 ఏండ్లుగా క్యాంపు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నామని తెలిపారు.ఉద్యోగం చేసే సమయంలో ఇంటిఅద్దెలు అంతగా లేకపోయినా హెచ్‌ఆర్ఏ పూర్తిగా చెల్లించామని తెలిపారు.శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్‌ను వేలాది రూపాయలు ఖర్చు చేసి మరమ్మతులు చేయించుకున్నామన్నారు.తాము కట్టిన హెచ్‌ఆర్ఏ, మరమ్మతుల ఖర్చును లెక్కిస్తే కొత్త ఇంటిని కొనుక్కోవచ్చని చెప్పారు.వ్యయ ప్రయాసాలతో ఎన్నో ఏండ్లుగా తాము నివాసము ఉంటున్నామన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్ అమృతం దుర్గా సత్యం, కుతుబుద్దీన్, కాలనీ సాధన కమిటీ సభ్యులు మందడి లక్ష్మమ్మ, గౌసియా, సాలెహ, మురళి, బాస్కర్,



రాజరత్నం,గంగాధర్, బాషా, దనుయాంజయ రెడ్డి, మరియన్న, రవి తదితరులు ఉన్నారు.



గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-నిడమనూరు

గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను విమర్శించారు. స్థానిక సమస్యల పరిశీలనలో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొన్ని వార్డులలో పూర్తిగా సీసీరోడ్లు, డ్రయినేజీలు లేవన్నారు.ఇండ్ల స్థలాలు,ఇండ్లు,మిషన్ భగీరథ మంచినీళ్ల లేక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారన్నారు.అర్హులైన వారు పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే అర్హులైన వారి అందరికీ రేషన్ కార్డులో పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఏడు నెలల నుంచి వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, ముకుందాపురం శాఖ కార్యదర్శులు మలికంటి చంద్రశేఖర్, పోలోజు సుదర్శన్, మండల కమిటీ సభ్యులు వింజమూరు శివ, మందారి రామస్వామి, లట్టుపల్లి రాజశేఖర్, హుస్సేన్, ఒడ్డు లింగయ్య ఆవుల నగేష్, ఆవుల భిక్షం, రాములు,జానయ్య, శ్రీను, సిద్ధయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మాజీ జెడ్పీటీసీ రాజీనామా

నవతెలంగాణ-వేములపల్లి

మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్‌లో జరిగిన అంతర్గత కొమ్ములాటకు, పార్టీ వ్యవహరించిన తీరుకు నిరసనగా మాజీ జెడ్పీటీసీ పందిరి శ్రీను మంగళవారం రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌లో 1997లో చేరినట్లు, వేములపల్లి జెడ్పీటీసీగా, జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా మూడుసార్లు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు పనిచేశానన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఇటీవల వచ్చిన కొందరు నాయకులు పార్టీని భ్రష్టు పట్టించే కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. స్వల్ప కాలంలో పార్టీలో చేరిన వారు ఎన్నో సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతున్న వారిపై దాడులు చేయడం బాధాకరమన్నారు.దళిత గిరిజన, వెనుకబడిన వర్గాల కార్యకర్తలపై దాడి చేయడం సరైనది కాదన్నారు .ఇలాంటి సంఘటనల వల్ల మనస్థాపానికి గురై రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు.

తిరుమలగిరిలో విషాదఛాయలు

నవతెలంగాణ-తిరుమలగిరి

జనగామ జిల్లాపరిధిలోని పెంబర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడంతో విషాధచాయలు అలుముకున్నాయి.మంగళవారం ఉదయం 5గంటలు ప్రాంతంలో జరిగింది.మున్సిపల్ కేంద్రానికి చెందిన శేఖర్, పాషా ఇరువురు వ్యక్తులు పాత ఇనుపసామాన్‌లోడుతో హైదరాబాద్‌కు వెళ్తుండగా జనగామ జిల్లా పెంబర్తి వద్ద డీసీఎం టైర్ ఫంక్షన్ కావడంతో మరమ్మతులు చేస్తుండగా ఈ సంఘటన జరిగినట్లు తెలిసింది.హన్మకొండ నుండి హైదరాబాద్ వెళ్తున్న కారు అదుపుతప్పి పల్టీ కొట్టి యువకులను ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ సంఘటనతో తిరుమలగిరి ప్రాంతంలో ఆ కుటుంబాలలో విషాదఛాయలు నెలకొన్నాయి.

జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర

నవతెలంగాణ-దేవరకొండ

జాతీయ రాజకీయాలలో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర వహిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేవరకొండ మండలం కాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీజేపీ, సీపీఐలకు చెందిన 50 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలు చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్‌ఎంపీపీ చింతపల్లి సుభాషి, టీవీఎన్.రెడ్డి, హన్మంతు, వెంకటేష్‌గౌడ్, వై.రాజవర్ధన్‌రెడ్డి, సంజీవ, నోముల యాదయ్య బొడ్డుపల్లి కృష్ణ, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని బ్రాహ్మణగౌరారం గ్రామ రెవెన్యూ పరిధిలోని పంటలను జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో పరిశీలనకు వచ్చిన 20 మంది రైతుల పంటలను సందర్శించి యాప్ లో నమోదు చేశారు.అదేవిధంగా వరిలో కాండం తొలుచుపురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4 ఎంఎం గుళికలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 4ఎంఎం గుళికలు 4 కిలోలు చొప్పున ఎకరానికి 25 కిలోల పొడి ఇసుక లో కలిపి బురద పదునులో వెదజల్లాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయఅధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయశాఖ టెక్నికల్ ఏవో కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయికుమార్, అవినాష్, గణేష్ రైతులు పాల్గొన్నారు.

బోరు మోటారు ఏర్పాటు

చండూర్ :కస్తూరి ఫౌండేషన్ సహకారంతో చండూర్ మండలం పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం బోరు మోటారు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు లక్ష్మీ నారాయణ,పాఠశాల సిబ్బంది మాజీద్, శ్రీను, సబిత, మమత సువర్ణ పాల్గొన్నారు.

అక్రమ పట్టాను రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తన తండ్రి చింతమల లింగయ్య బతికి ఉండగానే తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమిని చనిపోయాడంటూ తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి చింతమల్ల అర్వపల్లి, చింతమల వీరదాసులు అక్రమంగా వారి పేరున పట్టా చేయించుకున్నారని ఆపట్టాను రద్దు చేసి భూమిని లింగయ్య కుమారునైన తన పేరు మీదకి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ నల్లగొండ పట్టణం గొల్లగూడకు చెందిన చింతమల వెంకయ్య మంగళవారం ఎస్పీ అపూర్వరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పానగల్లు శివారు శేషమ్మ గూడెం సర్వేనెంబర్ 370/ ఏ, 373 నందు తన తండ్రి 2 ఎకరాల భూమిని కలిగి ఉన్నాడని పేర్కొన్నాడు.కాస్రపహాణీ రికార్డులో 1986 వరకు భూమి తన తండ్రి పేరు మీదనే ఉందన్నారు.1997 ఆగస్టు 18న తన తండ్రి మరణిస్తే, 1988వ సంవత్సరంలోనే తన తండ్రి మరణించాడని తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి భూమిని చింతమల అర్వపల్లి, చింతమల వీరదాసులు అక్రమంగా వారి పేరుపై పట్టా చేయించుకున్నారని ఆరోపించారు.గత 2022 జూన్ 26వ తేదీన నల్లగొండ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా పెట్టినట్టు తెలిపారు.విషయంపై విచారణ చేపట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.



గ్రంథాలయానికి పాఠ్యపుస్తకాలు బహూకరణ

నవతెలంగాణ-అర్వపల్లి



మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు నర్సగాని దుర్గయ్య వారి తల్లిదండ్రులు అయినా నర్సింగ అనసూయ సోమయ్యల జ్ఞాపకార్థం మంగళవారం జాజిరి గూడెం శాఖ గ్రంథాలయానికి పుస్తకాలను లైబ్రేరియన్‌కు ఇచ్చారు.సుమారు రూ.10 వేల విలువ గల 22 పాఠ్యపుస్తకాలను అందజేశారు.దుర్గయ్యకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్ శ్రీనివాస్, సోమయ్య, దుర్గయ్య, వెంకటేశ్, వెంకన్న, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు ఉచిత డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

10వ తరగతి విద్యార్థులకు ఉచిత డిజిటల్ స్టడీ మెటీరియల్ అందించడం హర్షించదగ్గ విషయమని సర్వేజనా ఫౌండేషన్ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎంఎల్ఎన్.రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని రామాపురం గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ మాట్లాడారు.విద్యార్థులు క్రమశిక్షణ సమయపాలన పాటిస్తూ స్టడీ మెటీరియల్ లోతుగా అధ్యయనం చేస్తూ అత్యధిక మార్కులు సాధించాలన్నారు అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో కమిటీ వ్యవస్థాపకులు బండారు కవితను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గుజ్జుల నర్సిరెడ్డి ఉపాధ్యాయులు టీవైఎల్ఎన్ స్వామి,చందారాములు, డి.వెంకటొరెడ్డి, జి.పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామం ప్రారంభానికి మోక్షం ఎన్నడో..?

నవతెలంగాణ-తుంగతుర్తి



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వైకుంఠధామాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి.తుంగతుర్తి మండలంలో ఉన్న 24 గ్రామపంచాయతీలలో వీటిని నిర్మించారు.భూ సమస్య కారణంగా మండలపరిధిలోని మానాపురం వైకుంఠధామం పూర్తి కాలేదు.అన్నారం గ్రామంలోని వైకుంఠధామం పూర్తయి ఏడాది దాటినా ప్రారంభానికి నోచుకోలేదు.ఎంతో మహోన్నత లక్ష్యంతో నిర్మించిన వైకుంఠధామం, నిర్మించి ఏడాది దాటినా ప్రారంభానికి నోచుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.ఇటీవల గ్రామంలో చనిపోయిన వారిని గేటు ముందే దహనసంస్కారాలు చేయడం జరుగుతుంది.లక్ష్యానికి దూరంగా వైకుంఠధామాలు నిర్మించిన అధికారులు వాటి ఆలనా పాలనా పట్టించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా ఉంటున్నాయి.అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వాటిని ప్రారంభించి మౌలిక వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మండలాభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేస్తా



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్ అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ అధికారుల సహకారంతో మండలాన్ని జిల్లాలోని ప్రథమ స్థానంలో ఉంచడానికి నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు.అసెంబ్లీ సమావేశాల తర్వాత అన్నారం గ్రామంలోని వైకుంఠధామని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తానన్నారు.

తనకు న్యాయం చేయాలంటూ భర్త ఇంటి ముందు భార్య ఆందోళన



నవతెలంగాణ-సూర్యాపేట

తన భర్త ద్వితీయ వివాహం చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నామా కల్పన విద్యానగర్‌లోని తన భర్త ఇంటి వద్ద ధర్నా నిర్వహించారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. విద్యానగర్‌కు చెందిన నామాకిరణ్‌తో 2016లో కల్పనకు పెద్దల సమక్షంలో బంధు మిత్రుల సమక్షంలో వివాహమైంది.తర్వాత తాము హైదరాబాదులో కాపురం ఉన్నాం.సంతానం కలగలేదు.కరోనా సమయంలో కల్పనకు కరోనా రావడంతో భర్తకు, ఆమెకు మధ్య గొడవలు జరిగాయి.కరోనా వచ్చిందని భర్త వేధించడం మొదలుపెట్టాడు.అయితే నామా కిరణ్ ఇటీవల మోతె మండలం నామవరంకు చెందిన వాసాశారదను ద్వితీయ వివాహం చేసుకోవడంతో భర్త ఇంటిముందు కల్పన, తల్లి, మహిళా సంఘాలతో కలిసి ఆందోళన నిర్వహించారు.ఈ ధర్నాలో మహిళా సంఘం నాయకురాలు పిడమర్తి నాగేశ్వరి మాట్లాడుతూ నామా కల్పనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కల్పనను వివాహం చేసుకుని చట్టప్రకారం విడాకులు తీసుకోకుండానే ద్వితీయ వివాహం చేసుకున్న నామా కిరణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మైనం దీనమ్మ సేవలు మరువలేనివి

- పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుదుర్గం ప్రభాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



మైనం దీనమ్మ సేవలు మరువలేనివని పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రభాకర్ అన్నారు.మంగళవారం స్థానిక చర్చ్‌కౌంపాండ్‌లోని మైనం దీనమ్మ కుటుంబసభ్యులను ఆయన పరామర్శించి మాట్లాడారు.మైనం యాకోబు, దీనమ్మలు గతంలో క్రీస్తు సేవలో ఉంటూ ఎంతో మంది పాస్టర్స్‌కు అతిథ్యమిచ్చి పేదపాస్టర్లకు సువార్తకు చేయూతనందించేవారని కొనియాడారు.వారు చేసిన సేవకు ప్రతిఫలంగా 84 ఏండ్లపాటు జీవించారని పేర్కొన్నారు.ఆమె మరణం పట్ల జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతిని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దీనమ్మ ముగ్గురు కుమారులు మైనంహనోక్, మైనం జోసెఫ్, మైనం హ్యెల్‌తో పాటు ఐదుగురు కుమార్తెలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో చార్లెట్ హోం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, ఆత్మకూర్ (ఎస్) మండల పాస్టర్స్ అధ్యక్షులు పాస్టర్ యడవెల్లి అబ్రాహం,పాస్టర్ బానోత్‌సుధాకర్, పాస్టర్ వరికుప్పల మత్తయి, పాస్టర్ పీవీ.బోయాజ్,పాస్టర్ ప్రేమ్‌సాగర్, బోడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి జేఈఈ మెయిన్స్ ఫలితాలలో...



- రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ ముందంజ

నవతెలంగాణ-కోదాడరూరల్

జాతీయస్థాయిలో ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీలు కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే ఇంజనీరింగ్ విద్యాసంస్థల ప్రవేశాల కోసం జరిగిన కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ మొదటి సెషన్ ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో పట్టణానికి చెందిన రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ సంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.ఈ సందర్భంగా వాగ్దేవి విద్యాసంస్థలచైర్మెన్ బాణాల వసంత వెంకటొరెడ్డి మాట్లాడుతూ కళాశాలకు చెందిన వేమూరి రామ్‌చరణ్(97.86 పర్సంటెల్), కర్నాటి మహాలక్ష్మి(97.63 పర్సంటెల్), ఎండి సానియా తబ్బుమ్(97.39 పర్సంటెల్), ఉస్తెల సుఖేష్‌రెడ్డి(97.21 పర్సంటెల్) ,ఉయ్యాల అక్షర సమైక్య(96.56 పర్సంటెల్) సాధించారన్నారు .ప్రతిఏడాది జాతీయస్థాయిలో మెయిన్స్, అడ్వాన్స్ ఫలితాలలో మా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ర్యాంకులు సాధిస్తున్నారన్నారు.ఈ ఏడాది మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమపర్సంటెల్ సాధించారని, ఈ విజయానికి కృషిచేసిన విద్యార్థులు,అధ్యాపకులు తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా పట్టణంలో 2013లో స్థాపించిన రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ స్థాపించిన సంవత్సరం నుండి జాతీయస్థాయిలో ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ ర్యాంకులు సాధిస్తున్నామని, ఈసంవత్సరంలో మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆర్కే, కేవీకే ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమిస్తాం

నవతెలంగాణ-మునగాల



పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడం లేదని, ఆ ఇండ్లను అర్హత కలిగిన పేదలు ఆక్రమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. మంగళవారం కోదండరామపురంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌ను ప్రారంభించి మాట్లాడారు.కోదండరామపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రెండు మూడు రోజుల్లో పంపిణీ చేయాలని, లేనిపక్షంలో పేదలే ఆక్రమిస్తారని హెచ్చరించారు.లబ్దిదారుల ఎంపికలో అధికారులు ని ర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.కలెక్టర్ జోక్యం చేసుకొని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో ఉపాధిహామీ చట్టం పనులు వెంటనే ప్రారంభించి కూలీల వలసలు నివారించాలని డిమాండ్ చేశా రు.గ్రామాల్లో పనులు లేక పేదలు ఆంధ్రాప్రాంతానికి వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ఉపాధిహామీ చట్టాన్ని ప్రారంభించి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జాన య్య, సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, కార్మికవ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సురేష్, కూలీలు గుండెపంగు ఉమా, గుండెపంగు నవీన్, ఇవాలరత్నం, ప్రసాద్, వెంకన్న పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ ప్రాంగణం ఏర్పాటుకు స్థలపరిశీలన

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలలో గ్రామీణ యువతను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించేందుకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీఓ, ఏపీఓ,ఉపాధి హామీ సిబ్బందితో జిల్లా పరిషత్ సీఈఓ జి.సురేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం దిర్శించర్ల గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, ఎంపీడీఓ పి శంకరయ్య తహసీల్దార్ సరిత, ఎంపీఓ విజయకుమారి,ఏపీఓ శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాల పరిరక్షణే ధ్యేయం



- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణే సీఎం కేసీఆర్ ధ్యేయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.పెద్దగట్టు జాతరలో పాల్గొన్న భక్తుల మొహల్లో కనిపిస్తున్న చిరునవ్వు ,ఆనందమే దానికి తార్కాణమన్నారు.మంగళవారం మంత్రి కుటుంబసమేతంగా పెద్దగట్టు జాతరకు హాజరయ్యారు.లింగమంతుల స్వామివారికి నిర్వహించిన చంద్రపట్నం,కల్యాణ మహోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.కోట్ల రూపాయలను వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించడంతో భక్తులు చాలా సంతోషంగా స్వామివారిని దర్శించుకుంటున్నారని చెప్పారు.ఇప్పటి వరకు 12 లక్షలకు పైగా భక్తులు జాతరలో పాల్గొన్నారని తెలిపారు..రేపు ఎల్లుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నదన్నారు.దానికి అనుగుణంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆలయ కమిటీ సభ్యులు,ప్రభుత్వయంత్రాంగం, పోలీసులు సమిష్టిగా పని చేస్తూ,జాతరలో ఎలాంటి అసౌకర్యం లేకుండా రేయింబవళ్లు పని చేస్తున్నారని మంత్రి కితాబిచ్చారు.పాడి పంటలతో, సిరి సంపదలతో, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా మరిందన్నారు .సీఎంకేసీఆర్ విజన్‌తో తెలంగాణ యావత్ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు.లింగమంతుల స్వామివారి దయతో తెలంగాణ మరింత పురోగమించాలని ఆకాంక్షించారు.

జాతర కలియ తిరిగిన మంత్రి

అభిమాననేతతో సెల్ఫీ దిగేందుకు పోటీపడిన భక్తజనం

పెద్దగట్టులో పూజా కార్యక్రమాల అనంతరం జాతరలో కలియదిరిగారు.భక్తులను పలకరిస్తూ వారితో సెల్ఫీలు దిగారు.అభిమాన నేతతో సెల్ఫీలు దిగేందుకు భక్తులు పోటీ పడ్డారు.దాదాపు రెండు గంటల పాటు ఓపికగా అందరితో సెల్ఫీలు దిగిన మంత్రిఅనంతరం పోలీసు కంట్రోల్ రూంను పరిశీలించారు.సీసీ కెమెరాల ద్వారా పోలీసు శాఖ చేపట్టిన నిఘా గురించి ఎస్పీరాజేంద్రప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు.తరువాత విద్యుత్, ఆరోగ్య, మున్సిపల్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి ఉద్యోగులతో గ్రూప్ ఫొటోలు దిగారు.



నూతన ఆలయ నిర్మాణనికి కృషి చేస్తా



- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని యర్రవరం గ్రామం దూళ్ల గుట్ట స్వయంభు వైకుంఠ బాల ఉగ్రనారసింహస్వామి దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయకమిటీ, స్థానిక ప్రజలతో నూతన ఆలయ నిర్మాణం గురించి చర్చించారు. తనవంతుగా నూతన ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.మార్చి 10న నిర్వహించే ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతానన్నారు. యర్రవరం గ్రామానికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ నిధుల నుండి రూ.10 లక్షలు, ఎంపీ నిధుల నుండి రూ.5లక్షలు మంజూరుచేశామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు లతీఫ్, మాజీ అధ్యక్షులు మధు, దేవాలయ చైర్మెన్ నలజాల జగన్నాథం, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఆర్‌డీఓ కార్యాలయాన్ని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ రామ్మోహన్‌రావు మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎఫ్‌లైన్ పిటిషన్ సర్వే సంబంధించి, హౌస్ సైట్స్ 58, 59 జీవోకు సంబంధించినవి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ఎలక్షన్ సంబంధించి , ముఖ్యంగా ధరణికి సంబంధించి పెండింగ్ సమస్యలను త్వరగా క్లియర్ చేయాలని మొదలగు సమస్యలపై విచారణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ తహసీల్దార్లు శ్రీనివాస్‌శర్మ, సంతోష్, కిరణ్, నాగేశ్వరరావు, చిలుకూరు తహసీల్దార్ సర్వే ఏడీ, ఆర్డీఓ ఆఫీస్ డీఈవో దేవకర్ణ, సర్వేర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కాకతీయుల అద్భుత కళా నైపుణ్యానికి తార్కాణం శ్రీశ్రీ త్రికూటేశ్వర ఆలయమ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



కాకతీయుల అద్భుత కళా నైపుణ్యానికి తార్కాణం, రెడ్డి రాజులచే నిర్మింపబడిన పురాతన ఆలయం మండల పరిధిలోని నాగులపహాడ్ శ్రీశ్రీశ్రీ త్రికూటేశ్వర ఆలయమని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు.మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 18 నుండి 21 వరకు గ్రామంలో జరుగనున్న జాతర కరపత్రాన్ని సూర్యాపేటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, సభ్యులతో కలిసి మంత్రికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ నెమ్మాది భిక్షం, సూర్యాపేట జడ్పీటీసి జీడి భిక్షం, నాగులపహాడ్ సర్పంచ్ రాయిలి లక్ష్మీశ్రీనివాస్, మచ్చ భిక్కయ్య, ఏదుళ్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న ఇండ్లు,స్థలాల కోసం మహాధర్నా

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేద అసంఘటిత రంగ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ప్రజాసంఘాల ఐక్య వేదికఆధ్వర్యంలో పేదల పక్షాన జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు.మంగళవారం స్థానికసీఐటీయూ జిల్లా కార్యాలంలో ఎం.రాంబాబు అధ్యక్షతన జరిగిన నియోజక వర్గ మండల కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 3వ తేదీన ఇండ్లు, స్థలాలు కోసం రెవెన్యూ అధికారులకు విన్నతిపత్రాలు ఇచ్చామన్నారు. తిరిగి 9న తెలంగాణ ప్రజా సంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో పేదలు పాల్గొనాలని కోరారు. జిల్లాలో ఇండ్లు లేని నిరుపేదలందరూ ఇండ్లస్థలాల కోసం ఇప్పటికే వేలాది మంది ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పరిస్థితి ఉన్నదన్నారు.స్వంత ఇండ్లు లేక, అద్దె చెల్లించలేక అనేక మంది అసంఘటిత రంగ కార్మికులు, హమాలీలు, ఆటో, భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర బడ్జెట్ పేదలను నిరుత్సాహపరిచిందన్నారు. సూర్యాపేట పట్టణంలో పారిశ్రామిక రంగం రోజురోజుకు పెరుగుతుందని 100 ఎకరాలలో కార్మిక గృహ సముదాయం నిర్మించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు శ్రామిక మహిళా కన్వీనర్ యాక లక్ష్మీ, ఎం.శేఖర్, రణపంగి కృష్ణ, యాతాకుల వెంకన్న, సాయికుమార్, కొండేటి ఉపేందర్, గంధమల్ల సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షల కోసం వస్తున్న వారికి కనీస వసతులు కల్పించాలి

- కలెక్టర్ వెంకట్రావ్

నవతెలంగాణ-చివ్వెంల

కంటి పరీక్షల కోసం వస్తున్న వారికి కనీస వసతులు కల్పించి, రిజిస్ట్రేషన్‌లో పేర్లు నమోదు చేయాలని దూరదృష్టి, దగ్గర దృష్టికి తేడాలను కనిపెట్టి తగ్గట్టుగా కళ్లద్దాలు అందించాలని కలెక్టర్ వెంకట్రావు అన్నారు.మంగళవారం దురాజ్‌పల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.కంటిచూపుతో బాధపడుతున్న వారికి సరైన అవగాహన కల్పించి ఎక్కువ స్క్రీనింగ్‌లు నమోదుయ్యేటట్టు వైద్యులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.ఎంత మందిని పరీక్షించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు.డాక్టర్ భూమిక మాట్లాడుతూ ఈ సెంటర్ నందు 760 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు.వారిలో 160 మందికి దగ్గర చూపు కళ్లద్దాలు అందజేశామన్నారు.40 మందికి లాంగ్‌డిస్టెన్స్ కలవారి వివరాలను పైఅధికారులకు పంపామన్నారు. దురాజ్‌పల్లి ఐదవ వార్డులోని కంటి పరీక్ష చేయించుకొనుటకు వచ్చిన కంకిపాటి శారదను ప్రభుత్వం అమలుపరుస్తున్న కంటి వెలుగు కార్యక్రమం మంచిదేనా అని కలెక్టర్ అడిగారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ ఎన్నో ఏండ్లు కంటి చూపుతో బాధపడుతున్న పేదవారికి ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం పెట్టి కళ్ళజోళ్ళు అందజేసి వారికి కంటి చూపును ఇస్తుందని తెలిపారు .కంకిపాటిశారదకు పరీక్షలు నిర్వహించిన అనంతరం కలెక్టర్ కళ్లద్దాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం, మెడికల్ ఆఫీసర్ భూమిక, ఆప్తమాలజిస్ట్ కే నిస్సి డేటా ఎంట్రీ ఆపరేటర్ సంగ్రామ్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



ఐక్య పోరాటాలతో హక్కులు సాధించుకోవాలి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఐక్య పోరాటాలతో హక్కులు సాధించుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ ఉపాధ్యక్షులు బాలస్వామి కార్యదర్శులు బొమ్మకంటి బాలరాజు ,బాలేశ్వర్లు కోరారు. మంగళవారం టీఎస్ఆర్టీసి గుట్ట డిపో విశ్రాంత ఉద్యోగుల సమావేశం ఎస్ ఎం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎఫ్ సంబంధించిన అంశాలపై అందరం ఐక్యంగా ఉండాలన్నారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి టీఎస్.నారాయణ ,నాయకులు కేఆర్ కిష్టయ్య ,ఎస్కే లతీఫ్ , ఆర్.నరసయ్య ,డీసీఎం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక డ్రైవర్ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



సాంకేతిక డ్రైవర్స్ బోర్డ్ ఏర్పాటు కోరుతూ పట్టణంలోని లైట్ వెయిట్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, మబ్బులు ,అంజిరెడ్డి ,ఉపేందర్ శేఖర్, శ్రీను పాల్గొన్నారు.

ఏడుగురు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి



నవతెలంగాణ -మోత్కూర్

మండలంలోని పనగబండ గ్రామంలో ఉన్న డైమండ్ హెచరీస్ పౌల్ట్రీ ఫామ్ యాజమాన్యం అకారణంగా ఆపేసిన ఏడుగురు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన డైమండ్ పౌల్ట్రీ ఫామ్‌లో కార్మికులతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైమండ్ చికెన్ ప్రొడక్ట్స్ (ప్రై.) లి .ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రి.నెం ఎ/టియు/06/2023 సీఐటీయూ అనుబంధం చేస్తూ నూతనంగా యూనియన్ ఏర్పాటు చేశామని తెలిపారు. వెంటనే కార్మికులను విధుల్లోకి తీసుకోవడంతో పాటు కార్మికులకు పనిభారం తగ్గించాలని, వేతనాలు పెంచాలని, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం యాజమాన్యానికి యూనియన్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను, నూతన కమిటీని పరిచయం చేశారు. కార్మికులకు హక్కులతోపాటు బాధ్యతలను కూడా యూనియన్ గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ల రాములు, మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి, పౌల్ట్రీ ఫామ్ ఎండి శోభారాణి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నర్సయ్య, జి. శ్రీనివాస్, నాగరాజు, వెంకట్ రెడ్డి, బీరయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ- ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలందరి ఆశలు, ఆశయాలు పూర్తి స్థాయిలో నెరవేర్చేదిగా ఉందని ప్రభుత్వ విప్,ఆలేరు ఎంఎల్ఏ గొంగిడి సునితమహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆమె మాట్లాడుతూ ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కొనియాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2,90,396 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రజలందరి ఆశలు,ఆశయాలను పూర్తి స్థాయిలో నెరవేర్చేదిగా ఉందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి మరోసారి పెద్దపీట వేసిందని,ఇందులో భాగంగానే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల సంక్షేమానికి ,మహిళా శిశు సంక్షేమానికి,ఆసరా పింఛన్లకు ,కల్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకానికి అధిక బడ్జెట్ కేటాయించడం సంతోషదాయకం అన్నారు.శాంతిభద్రతలు సజావుగా ఉండటం,సుస్థిర రాజకీయ,పాలనా వ్యవస్థ కొనసాగుతుండటంతో దేశ విదేశాల నుంచి తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి వస్తున్నాయని చెప్పారు.కార్యశీలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజారంజక పాలనకు, కేటీఆర్ ఆలోచనల తోడుతో దూరదృష్టి, పక్కా ప్రణాళికలతో తెలంగాణలో సాగునీరు, విద్యుత్, హరిత హరం, ఐటీ, ఫార్మా మెడికల్, టూరిజం శాఖలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాయని వివరించారు. 2023-24 వార్షిక బడ్జెట్ రైతన్నలు, నేతన్నలు, గీతన్నలు, విద్యార్థులు, యువత, మహిళలు, వికలాంగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందని ప్రశంసించారు.

విద్యార్థులు మంచి ప్రతిభను కనబర్చాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్ .



విద్యార్థులు రానున్న రోజుల్లో మంచి ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ ముందు ఆ సంఘం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ నెలలో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక విఆర్ కళాశాలలో జరిగే టాలెంట్ టెస్ట్ కు హాజరై తమ ప్రతిభను వెలికి తీసుకోవాలని కోరారు ..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుల నాగరాజు, ఉపాధ్యక్షులు కాంతి విక్రం, విద్యార్థిని విద్యార్థులు భార్గవి, లావణ్య, రమ్య పూజిత, రాజేష్, లోకేష్ ,విజయ్ ,నితిన్ ,పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

నవతెలంగాణ- భువనగిరి

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు, కార్యదర్శి ఈర్ల రాహుల్, చింతల శివ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల సమస్యలను



పరిష్కరించాలని మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అదే విధంగా హాస్టల్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో అసిస్టెంట్ జగన్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు బుగ్గ ఉదయ్ కిరణ్, సహాయక కార్యదర్శిఎం.డి. నేహాల్,భువనగిరి పట్టణ నాయకులు ఈర్ల కార్తీక్, జ్వాలా యువరాజ్, గొడసుల అజయ్,రమణ, ఉస్సేన్,భాను శంకర్ ,మానస,అనూష,అఖిల, ఐశ్వర్యతదితరులు పాల్గొన్నారు.

రమాబాయి జీవితం నేటి మహిళలకు ఆదర్శం

నవతెలంగాణ - భువనగిరి

మహాసాధ్వి, ఆదర్శమూర్తి రమాబాయి అంబేద్కర్ జీవితం నేటి మహిళలకు ఆదర్శం కావాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు



రామచంద్రయ్య, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ లు అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రమాభాయి జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితంలో రమాబాయికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భానోతు భాస్కర్ నాయక్, రావుల రాజు, బుగ్గ శ్రీ శైలం, గ్యాస్ చిన్నచల్లగురుగుల రఘుబాబు,ఇంజ మహేష్, ప్రభాకర్, కుసంగి శ్రీనివాస్, నర్సింగరావు, అందె నరేష్, బెండె లాల్ రాజు,బెండె శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..అభివృద్ధికి పునాదులు వేద్దాం

- పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-గుండాల

రాబోయే ఎన్నికల్లో కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి కేంద్రం,రాష్ట్రంలో అభివృద్ధికి పునాదులు వేద్దామని పీసీసీ కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు మండలంలోని



పాచిల్ల, గుండాల ,నూనెగూడెం, అంబాల, రామారం గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రుణమాఫీ,ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల ఏకం చేయడం కోసమే హాత్ సే హాత్ జోడో పాదయాత్రకి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ లింగాల భిక్షం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరుపు యాదగిరి గౌడ్,మాజీ జెడ్పీటీసీ కోల్కొండ యాదగిరి,మాసాన్ పల్లి సర్పంచ్ ఏలూరి రాంరెడ్డి,పెద్దపడిశాల ఎంపీటీసీ కొర్న నరేష్ నాయకులు సంగి వెంకటాద్రి,కేమిడి రవికుమార్,పొన్నగాని నారాయణ, సత్తయ్య, భాస్కర్, రామచంద్రయ్య, వెంకన్న,యాదగిరి, పరుశరాములు, కనకారెడ్డి, రాములు, మల్లారెడ్డి,భాష, నాగిరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి చక్రతీర్థం

నవతెలంగాణ - భువనగిరి

మున్సిపల్ పరిధిలోని రాయగిరి రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవార్ల కళ్యాణం అనంతరం మంగళవారం కోనేరు లో ఘనంగా చక్రతీర్థం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు తండోపతండాలుగా ఈ ఉత్సవాలను చూడడానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, రాయగిరి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీకి బడ్జెట్లో నిధులు పెంచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ- ఆలేరురూరల్



బడ్జెట్లో ఏకకాలంలో రుణమాఫీకి నిధులు పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు .మంగళవారం మండలంలోని శర్బనాపురం గ్రామంలో ఇంటింటి సీపీఐ(ఎం) కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2023.. 24 రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయానికి రూపాయలు 26,831 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించినప్పటికీ ప్రభుత్వ వ్యయ వాల్యూ రెండులో వ్యవసాయానికి రూపాయలు 20, 890 కోట్లు మాత్రమే కేటాయించబడ్డాయని ఆర్థిక మంత్రి చెప్పిన పద్దు పరిశీలించిన అందులో రైతుల రుణమాఫీకి రూ.6385 కోట్లు కేటాయించారు. లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ చేస్తామని 2018 ఎన్నికల్లో హామీ ఇచ్చారు కానీ ఈ నిధులతో రైతుల రుణాలు మాఫీ కావునన్నారు ఇప్పటికైనా అనేక జిల్లాల్లో రైతులు డిఫాల్టర్లుగా మారారన్నారు కావున ఏకకాలంలో రుణమాఫీ నిధులు పెంచాలన్నారు . రైతుబంధుకు రూపాయలు 15075 కోట్లు రైతు బీమాకు 1589 కోట్లు కేటాయింపు చూపారన్నారు ఈ మూడు పద్దుల మొత్తం 23049 కోట్లకు చేరుకుందన్నారు.. ఇక మిగిలింది రూపాయలు 3 332 కోట్లు మాత్రమే అన్నారు ఈ బడ్జెట్లో పరిశోధనాలకు గాని ప్రకృతి వైపరీత్యాల పరిహారం చెల్లింపులకు గాని హార్టికల్చర్ అభివృద్ధికి గానీ పెద్దగా కేటాయింపులు లేవన్నారు ఆయిల్ ఫామ్ తోటల పెంపునకు అధిక ప్రాధాన్యత ఇచ్చి లక్షల ఎకరాలలో వేయిస్తామని రైతులకు 50 శాతం నుండి 90 శాతం రాయితీ ఇస్తామని ప్రకటన చేసి దానికి తగిన నిధులు కేటాయించలేదన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణం 171. 20 లక్షల కాగా వాస్తవంగా సాగయ్యిందన్నారు.94.86 లక్షల ఎకరాలు కాగా ఇందులో 82 శాతం సన్న చిన్న కారు రైతులు ఉన్నారన్నారు రైతు బంధు రైతు బీమా మినహాయిస్తే మిగిలిన అంశాలకు కేటాయింపులు లేవన్నారు రైతు బీమా ను 18 నుండి 59 కాకుండా 18 నుండి 70 సంవత్సరాల వరకు పెంచాలని రైతు సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయన్నారు కౌలు రైతులకు ఏ పథకం ప్రకటించలేదు. ఈ బడ్జెట్లో ప్రతిపాదనలు లేవ అని ప్రశ్నించారు ప్రకృతి వైపరీత్యాల పరిహారాన్ని పూర్తిగా మినహాయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సుదగాని సత్య రాజయ్య ,బుగ్గ నవీన్ ,గ్రామ శాఖ కార్యదర్శి సిరిగిరి సారయ్య, మాజీ గ్రామ శాఖ కార్యదర్శి కారే రాజు, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు విప్లవ్ కుమార్ ,పార్టీ నాయకులు అంగడి నగేష్, సుదగాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులంతా జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఈనెల 12న ఎస్ ఎల్ ఎన్ ఎస్ జూనియర్ కళాశాలలో 10వ తరగతి విద్యార్థుల టాలెంట్ జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం పోరాటమని నినాదం ముందుకు తీసుకుపోతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని వెన్ను తట్టి వెలికి తీసే విధంగా ఎస్ఎఫ్ఐ ప్రోత్సహిస్తున్నదని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాడుతూనే విద్యార్థులు చదువుల్లో సైతం ముందుండాలని ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అగ్రభాగాన నిలబడాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థులను కోరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నీల లక్ష్మణ్, చింతకింది రాహుల్, బత్యం సందీప్, మహేష్ ,గణపురం భరత్, భోగ సూర్య నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని ప్రతిబింబించిన రాష్ట్ర బడ్జెట్

- మోత్కూర్ మార్కెట్ చైర్మెన్ యాకూబ్ రెడ్డి

నవతెలంగాణ-మోత్కూరు



తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రతిబింబించేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి అన్నారు మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాలు మతాల ప్రజల సంక్షేమా న్ని ఆకాంక్షిస్తూ సమ ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచి కాపాడుకోవాలని కోరారు. కేవలం మాటలు చెప్పకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామని, సీఎం కేసీఆర్ నిరంతర కృషితో బంగారు తెలంగాణగా మారుతుందన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశం మొత్తం అమలు కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ ద్వారా అది త్వరలోనే నెరవేరుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు ఎంత ఆరాటపడినా, ఎన్ని అభాండాలుడా వేసినా బీఆర్ఎస్ ను ఓడించే సత్తా వారికి లేదన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎవరు పరితపిస్తున్నది ప్రజలు గమనిస్తున్నారని, అందుకు అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిదర్శనమని తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటున్న తీరును ఆర్థిక మంత్రి హరీష్ రావు ప్రవేశపెట్టిన బడ్జెట్లో చూపించారని, ప్రజా సంక్షేమ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి హరీష్ రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, నాయకులు సోలిపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మెంట నగేష్, దేవరపల్లి నర్సిరెడ్డి, లగ్గాని యాదయ్య ఉన్నారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నలంద డిగ్రీ కళాశాల చైర్మెన్ బత్తుల శంకర్ తెలిపారు. మంగళవారం పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజశేఖర్, డైరెక్టర్లు శ్రీనివాస్, మల్లేశ్, దుర్గయ్య, లింగస్వామి, అధ్యాపకులు అంజయ్య, శ్రీనప్ప, రాములు, గోపి, మహేశ్, కల్యాణి పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ -మోత్కూర్

ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఫీల్డ్ విజిట్ లో భాగంగా నాబార్డు సహకారంతో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పాలడుగు గ్రామ రైతు సంఘం సభ్యులు, దుప్పెల్లి, నర్సాపురం, దత్తప్పగూడెం, పొడిచేడు గ్రామాల రైతులు మంగళవారం పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగి మండల కేంద్రంలో ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా భారత ఫామ్ ఆయిల్ పరిశోధకులు డాక్టర్ ప్రసాద్, రామచంద్రరావు పంట సాగు విధానం, మొక్కల ఎదుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , యాజమాన్య పద్ధతులు, అంతర పంటలపై రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు వల్లపు సైదులు ,రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, కొసన ఉప్పలయ్య, గాదగొని వెంకన్న, ఎలుగు సోమయ్య, పబ్బు హనుమయ్య, గంగయ్య, నర్సయ్య, యాస మాధవి, సీఈవో నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర

నవతెలంగాణ -బొమ్మలరామారం



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12 నుండి 28 వరకు జనగామ జిల్లా పాలడుగు నుంచి అసెంబ్లీ వరకు జరిగే పాదయాత్రను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని. సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు అన్నారు. మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం బాబు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూరీ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అనేక సంవత్సరాల నుండి అట్టడుగు వర్గాలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు కులాలకు సంబంధించిన కార్మికులు పనిచేస్తున్నారని .గ్రామాలను పట్టణాలను పరిశుభ్రం చేసే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ముఖ్యమైన పాత్ర ఉన్నదని తక్కువ వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని ప్రభుత్వాలు వెంటనే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం చెల్లించాలని బకాయిలో ఉన్న మూడు నెలల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ర్యకల శ్రీశైలం (గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా మండల నాయకులు సిద్ధంకి యాదగిరి, లక్ష్మీకాంత్ ,మైసయ్య ,సుధాకర్ ,బాలమణి, పెంటమ్మ ,పుష్పమ్మ, ఎల్లమ్మ ,రాంబాయి ,శకుంతల ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తనూ కాపాడుకుంటాం

- నాయకులకు సముచిత గౌరవం కల్పిస్తాం
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట



పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తనూ కాపాడుకుంటు, నాయకులకు సముచిత గౌరవం కల్పిస్తామని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణ పనులకు, రూ.40 లక్షలతో రంగమ్మగూడెం గ్రామ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.11.60 లక్షల వ్యయంతో కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో కల్పించిన మౌలిక వసతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, డీఈవో నారాయణ రెడ్డిలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గ్రామాలు మెరుగైన సౌకర్యాలతో గ్రామాలన్నీ శశ్యశ్యామలం అయ్యాయన్నారు. మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యాయన్నారు. దేశ ప్రజలందరూ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని, మరింత శక్తిని ఇవ్వాలని సూచించారు. కక్కిరేణి - పిల్లిగూడెం రోడ్డు మరమ్మతులకు రూ.25 లక్షలు, కక్కిరేణి - మాంద్ర రోడ్డు మరమ్మతులకు రూ. 10 లక్షలు మంజూరు చేశామన్నారు. అంగన్ వాడీ భవనానికి, యాదవ సంఘం మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, కక్కిరేణి గ్రామ సర్పంచ్ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు గుత్త నరసింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, కోళ్ల స్వామి, బందెల యాదయ్య, మెట్టు మహేందర్ రెడ్డి, చెరుకు సోమయ్య, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, ఏనుగు జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన మున్సిపల్ సిబ్బంది

- మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని నిరసన

ననవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు మంగళవారం విధులు బహిష్కరించారు. రోజూ ఉదయం నాలుగు గంటలకు విధుల్లో చేరే కార్మికులు విధులను బహిష్కరించడంతో పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలంటూ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్, జనవరి నెలలకు సంబంధించిన వేతనాలు రావాలని, సంక్రాంతి పండక్కి కూడా జీతాలు ఇవ్వకపోవడంతో తమ కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కిరాణా షాపుల్లో సరుకులను ఉద్దెర కూడా ఇవ్వడం లేదని, మూడు నెలలుగా తెలిసిన వారి వద్ద అప్పులు చేసి కుటుంబాలను వెళ్లదీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే తమకు మూడు నెలల జీతాలు ఇప్పించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి, కమిషనర్ శ్రీకాంత్ కార్మికులతో మాట్లాడి ఒక నెల జీతం వెంటనే ఖాతాల్లో వేయిస్తామని హామీ ఇవ్వడంతో సిబ్బంది విధుల్లో చేరారు.

మున్సిపల్ కమిషనర్ వివరణ

ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్ ను వివరణ కోరగా నవంబర్, డిసెంబర్, జనవరి నెలల జీతాలు కార్మికులకు చెల్లించాల్సి ఉంది. మంగళవారం జనవరి నెల జీతాలు కార్మికుల ఖాతాల్లో జమ అయ్యాయి. ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజింగ్ లో పెట్టడంతో నవంబర్, డిసెంబర్ నెలల జీతాలు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయి. అవి కూడా త్వరలోనే వస్తాయి.

కుట్టు మిషన్ బహూకరణ

నవతెలంగాణ-చౌటుప్పల్



లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ దాచేపల్లి ప్రకాశ్‌గుప్త-లక్ష్మీ దంపతుల 35వ పెళ్లిరోజు పురస్కరించుకొని మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అమ్మానాన్నా అనాథాశ్రమంలోని అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ కార్యాలయంలో నిరుపేద మహిళకు కుట్టు మిషన్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కాసుల వెంకటేశం, కార్యదర్శి కటకం ప్రశాంత్, కోశాధికారి కొసనం రాంరెడ్డి, గోశిక కరుణాకర్, మొగుదాల రమేశ్‌గౌడ్, నాంపల్లి రమేశ్, ఉప్పు అంజనేయులు, బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, గట్టు శంకర్, ఎమ్‌డి.అత్తార్‌పాషా, సూరోజు సత్యనారాయణ, దాచేపల్లి రాజు, రఘు,అనురాధ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న వెన్నెల రాష్ట్రస్థాయి వ్యాయామ క్రీడల్లో పాల్గొని 1600 మీటర్ల పరుగుపందెంలో ప్రతిభ కనబర్చి, జాతీయస్థాయికి ఎంపికైంది. మంగళవారం పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మెన్ మురళిగౌడ్ విద్యార్థినికి రూ.3వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కె.భవానీ, పీఈటీ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-హాలియా

కేజేఆర్ ఫౌండేషన్ పేద విద్యార్థిని విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,ఓబీసీ పట్టణ అధ్యక్షుడు కూడాల ఆంజనేయులు అన్నారు.మంగళవారం హాలియాలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్యాభ్యాసాన్ని అభ్యసించడానికి పేదరికం అనేది అడ్డు రాకుండా మా ఫౌండేషన్ సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయన్నారు.బలమైన శక్తిని మీలో దాచుకోకుండా ఉత్తీర్ణతలో మీశక్తిని చాటాలని వారిలో స్పూర్తిని నింపడానికి అరునిమాసిన్హా రైలు ప్రమాదంలో తన కాలుని కోల్పోయిన ప్రపంచంలో అత్యంత ఎత్తైన ఎవరెస్టు శిఖరం అధిరోహించారన్నారు.ఆమె స్పూర్తితో విద్యార్థినులందరూ ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం రమణయ్య, మజ్జిగపు అశోక్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ హైమావతి పాల్గొన్నారు.

సాగర్‌లో కృష్ణానది యాజమాన్య బోర్డు సభ్యుల సందర్శన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌ను కృష్ణానది యాజమాన్య బోర్డు సభ్యులు (కేఆర్ఎంబీ)మంగళవారం సందర్శించారు.తెలంగాణ,ఆంధ్రా జలవివాదానికి సంబంధించి కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ డ్యామ్ వరకు కృష్ణానది యాజమాన్య బోర్డు సభ్యులు అజయ్‌కుమార్ గుప్త నేతృత్వంలోని బృందం పరిశీలించుకుంటూ మంగళవారం పుట్టంగండిని పరిశీలించి నాగార్జునసాగర్‌కు చేరుకుంది.వీరికి డ్యామ్ ఈఈ మల్లికార్జున పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.అనంతరం నాగార్జునసాగర్‌లోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బుద్ధవనం చేరుకుని బుద్ధుని పాదాలకు పుష్పాంజలి ఘటించారు.అనంతరం నాగార్జునకొండను సందర్శించారు.నేడు నాగార్జునసాగర్ డ్యామ్,కుడి కాలువ,ఎడమ కాలువలను సందర్శించనున్నారు.



భవితకు వెలుగు కంటి వెలుగు

- **రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి**

పెన్‌పహాడ్:భవితకు వెలుగు కంటివెలుగు అని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలపరిధిలోని మాచారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి సందర్శించి మాట్లాడారు.ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అన్నారు.కంటి చూపు ఉంటేనే మన జీవితం ముందుకెళ్తుందని, అంధత్వంలేని తెలంగాణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు.ప్రజాప్రతినిధులు కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకి అవగాహన కల్పించి అధికారులని సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లక సైదమ్మ బొబ్బయ్య, ఎంపీపీ నెమ్మాది భిక్షం, ఎంపీటీసీ నాగునాయక్, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, ముదిరెడ్డిరంగారెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, డాక్టర్లు స్రవంతి, స్వాతి, సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఏఎన్‌ఎంలు దుర్గాభవాని, వీరమ్మ ఆశాలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలి

మునగాల: వ్యవసాయానికి నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతుసంఘం మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంలో విఫలమైందని వి మర్శించారు.విద్యుత్ కోతలు అధికం కావడంతో సాగు చేసిన పంటపొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కరెంటు ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి దాపురించిందన్నారు.కరెంటు కోసం రైతులు బావులు, బోర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని విమర్శించారు.రూ.వేల పెట్టుబడులు పెట్టి రైతులు నష్టాల పాలౌతున్నారని తెలిపారు.రోజుకు 11 గంటల కరెంటు కూడా సరఫరా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు.పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరాను అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

పెద్దగట్టు జాతరను సందర్శించిన మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-చివ్వెంల



మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి జాతరను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మట్టిపల్లి సైదులు మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేండ్లకోసారి జరిగే పెద్దగట్టు జాతరకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు బాగున్నాయన్నారు. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీటి కొరత నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించాల్సిన వివిధ రకాల వ్యాపారాలు వస్తువులను అధిక ధరలకు అమ్ముతున్నా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.జాతర పరిధిలో పారిశుధ్య లోపం తీవ్రంగా ఉందన్నారు.వెంటనే వ్యర్థాలను తొలగించాలని డిమాండ్ చేశారు.రెండు రోజులుగా నిర్విరామంగా భక్తులకు సేవలందజేస్తున్న పోలీసులు, పారిశుధ్య సిబ్బందికి, ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.అంతకుముందు వీరికి శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం చైర్మెన్ కోడి సైదులుయాదవ్, ఈఓ కుశలయ్య లింగమంతుల స్వామి శేష వస్త్రాలను కప్పి స్వాగతం పలికారు.ఆయన వెంట పట్నం జిల్లా కన్వీనర్ జె.నర్సింహారావు, తెలంగాణ గొర్రెల మేకలపెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

అద్భుతంగా ఫొటోలు తీసి ప్రపంచానికి అందించే ఘనత ఫొటోగ్రాఫర్‌ది

- **విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట



కెమెరాలో ఎన్నో రకాల చిత్రాలు తీసి అద్భుతంగా ప్రపంచానికి అందించే ఘనత ఫొటోగ్రాఫర్ మిత్రులకు ఉంటుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సూర్యాపేట ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ 2023 నూతన డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ప్రకృతి అందాలను సైతం తమ కెమెరాలలో బంధించి మరపురాని గుర్తులుగా ఉంచుతారని కొనియాడారు.ఈ సందర్భంగా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా పుట్ట కిశోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్, వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఫొటో టెక్ అభిమన్యు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు గుణగంటి సురేష్‌గౌడ్, జిల్లా కార్యవర్గం లాలు, నగేష్, రవి, నందిపాటి సైదులు, శరత్ సక్సేన, బిక్షం రూథర్, ప్రభు, బాలు తదితరులు పాల్గొన్నారు.

కష్టం మిల్లింగ్ రైస్ డెలివరీ త్వరగా పూర్తి చేయాలి

- **అదనపు కలెక్టర్ భాస్కరరావు**

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

యాసంగి 2022 - 23 కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ (సియంఅర్) త్వరగా పూర్తి చేయాలని రైస్ మిల్లర్‌లను అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆదేశించారు.మంగళవారం నల్గొండ పట్టణం లోని రైస్ మిల్లు లను అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వచ్చే పంట సీజన్‌కు నిల్వ సామర్థ్యం ఏర్పాటు చేసేలా వానాకాలం సియంఅర్ వేగవంతం చేయాలని సూచించారు. యాసంగి సీజన్ మిగిలిన 25 శాతం సియంఅర్ వెంటనే పూర్తి చేయాలని మిల్లర్ లను ఆదేశించారు.పౌర సరఫరాల డిటి లు సియంఅర్ పెండింగ్ మిల్లు లను ప్రతి రోజు సందర్శించాలని ఆదేశించారు.పోర్టిఫైడ్ కర్నల్(బలవర్ధకమైన పోషకాలు కలిగిన పదార్థం) డిమాండ్ కనుగుణంగా సరఫరా చేయాలని పౌర సరఫరాల డియం కు సూచించారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల డియం నాగేశ్వర్ రావు, తదితరులు ఉన్నారు.

మైనార్టీలకు పెద్దపీట వేసిన కేసీఆర్

నవతెలంగాణ-చివ్వెంల

సీఎం కేసీఆర్ మైనార్టీలకు పెద్దపీట వేశారని తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు దుర్గం ప్రభాకర్ అన్నారు.మంగళవారం మండలంలోని ఖాశీంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టిన బిల్లులో మైనార్టీల సంక్షేమం కోసం రూ. 2200 కోట్లుకేటాయించడం సంతోషంగా ఉందన్నారు. మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు కాకముందు కేవలం 12 మైనారిటీ గురుకులాలు మాత్రమే ఉండేవన్నారు. 2008-2014 వరకు కేవలం రూ.812 కోట్లు కేటాయించారన్నారు.అదే తెలంగాణ రాష్టం సాధించాక రాష్ట్ర ప్రభుత్వం 192 గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పుడు మొత్తం 204కు పెరిగిందని, అందులో ఒక లక్షా14 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని 121 రెసిడెన్సియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్‌లోడ్ చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో చార్లెట్ హోం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్‌రాజు, ఆత్మకూర్‌ఎస్ మండల పాస్టర్స్ అధ్యక్షులు పాస్టర్ యడవెల్లి అబ్రాహాము,పాస్టర్ బానోత్‌సుధాకర్, పాస్టర్ వరికుప్పల మత్తయి, పాస్టర్ పీవీ.బోయాజ్,పాస్టర్ ప్రేమ్‌సాగర్, బోడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

నవతెలంగాణ- చౌటుప్పల్‌రూరల్



వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడిపితే చట్టారీత్యా చర్యలు తప్పవని చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐలు విజయ్ మోహన్, విజయ్ కుమార్ హెచ్చరించారు. పంతంగి టోల్ ప్లాజా వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని లా అండ్ ఆర్డర్ పోలీసులచే కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేటు లేకపోయినా, నెంబర్లను చెరిపేసి తిరుగుతున్న కూడా చట్టరీత్య నేరమని అన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు రైడర్లు వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేటి మా పదవులు రాజ్యాంగఫలాలే

నవతెలంగాణ-పాలకవీడు

నేటి మాపదవులు రాజ్యాంగఫలాలేనని ఎంపీపీ గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ బుజ్జి, సర్పంచ్ మోతీలాల్‌నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం వీరు ఓజో ఫౌండేషన్ ఇన్‌చార్జి కుక్కల వెంకన్నతో కలిసి ప్రారంభించారు.అంబేద్కర్ ఆలోచనల నుండి పురుడు పోసుకున్న భారత రాజ్యాంగం ద్వారానే, తమకు ప్రజాప్రతినిధులుగా అవకాశం దక్కిందని స్పష్టం చేశారు.ఓజో ఫౌండేషన్ ద్వారా పిల్లట్ల రఘు ప్రతి గ్రామాన అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసే దిశగా సహాయం చేయడం మంచిపరిణామమని గుర్తు చేశారు.గ్రామ అంబేద్కర్ యూత్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మట్టయ్య, బహుజన సమాజ్ పార్టీ నాయకులు రాపోలు నవీన్‌కుమార్,పుట్టనాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ కృష్ణారావు, నీమానాయక్, బుడిగ సైదులు, మామిడిఏసు, అపరారపు ఇశ్రాయేల్, ఏసు.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేజనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ- కోదాడరూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సర్వేజనా ఫౌండేషన్ చేయూతను అందించడం అభినందనీయమని కట్ట సాయిభవాని గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌జీ శివకుమారి అన్నారు.మంగళవారం పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను ఫౌండేషన్ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి చదివే విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున ఇటువంటి స్టడీ మెటీరియల్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.విద్యార్థులు, దాతలు అందించే సహకారాన్ని చదువినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతలక్ష్యాలు చేరుకోవాలన్నారు.అడగకుండానే తమ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందించిన ఫౌండేషన్ చైర్మెన్ బండారు కవితారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎంఎల్‌ఎన్.రెడ్డి,ప్రసాద్, జనార్దన్, పాఠశాల ఉపాధ్యాయులు షేక్ సలీమా, పుణ్యవతి, మీనాక్షి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

యువతను మోసం చేసిన బడ్జెట్

నవతెలంగాణ-గరిడేపల్లి

సోమవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌తో ప్రభుత్వం రాష్ట్ర యువతను మోసం చేసిందని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి కొలిపాక వంశీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3016 ఇస్తానని మానిఫెస్టోలో చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కూడా మొండిచేయి చూపించారని పేర్కొన్నారు.అంకెల గారడీ బడ్జెట్ తప్ప ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్‌గా కనబడడం లేదు.

చిన్న ఎల్లయ్య మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం న్యూ శాంతినగర్‌లో చిన్న ఎల్లయ్య మృతిచెందాడు. బీఎస్సీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మొరిగాడి శ్రీశైలం గౌడ్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పులమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలోఆ పార్టీ నాయకులు చింతకింది సోమ రుషి, తూర్పాటి రాములు, మోతే తిరుపతి ఉన్నారు.

మృతుల కుటుంబాలకు నివాళులర్పించిన శంకరయ్య

పట్టణానికి చెందిన గొట్టిపాముల ఉపేందర్ ,బూడిగా జంగాల కాలనీ కి చెందిన మోతె ఎల్లయ్య చెందారు. వారి మృతదేహాలను మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి నర్సింహులు,ముదిగొండ శ్రీకాంత్,ఎండీ ఫయాజ్, బింగి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

నవతెలంగాణ -బొమ్మలరామారం

అత్యవసర పరిస్థితిలో మండల ప్రజలకు కల్పించిన అంబులెన్స్ సేవలనిర్వహణ కోసం మంగళవారంం రూ.5వేల విరాళం భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అందజేశారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా పరిషత్ నిధులనుంచి మంజూరైన ఉచిత అంబులెన్స్ నిర్వహణ కోసం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, ఎంపిడిఓ బి. సరిత,పర్యవేక్షకులు,జి. జ్ఞాన ప్రకాష్ రెడ్డి,సర్పంచ్ అశోక్, మండల నాయకులు పాచ్యా నాయక్,ఉపసర్పంచులు దండు యాదగిరి,కేతావత్ చందర్ నాయక్,బేతాల పాండు, తాళ్ల కృష్ణ రెడ్డి,జైపాల్ నాయక్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌ది నియంత పాలన'

నవతెలంగాణ- ఆలేరురూరల్



రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ది నియంత పాలన సాగిస్తున్నాడని వైఎస్సార్‌టీపీ ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి గ్యార నరేష్ మండిపడ్డారు. మంగళవారం మండలంలోని దిలావర్పూర్ గ్రామంలో ఆ పార్టీలో చేరిక కార్యక్రమం దండు మహేందర్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్ , బీజేపీ కాంగ్రెస్ వివిధ పార్టీలకు చెందిన 50 మంది నాయకులు ఆ పార్టీలో చేరారు. అనంతరం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముడుగుల రాజకుమార్ ,సీసా సురేందర్ ,మహేందర్, సోప్పరి కృష్ణ , రాములు, రాంబాబు, పవన్ ,కుమార్ ,శ్రీను, రాజు, కనకరాజు, సత్తయ్య, రోశయ్య ,నరసింహ చారి ,ప్రసాద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

జిల్లాలో కార్మిక శాఖ విభాగంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కోరారు.మంగళవారం నిర్వహించిన కార్మిక విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 నుండి 2023 జనవరి 31 వరకు కార్మికుల సహజ మరణం యాక్సిడెంట్ మేటర్ నటి మ్యారేజి కొరకు పెట్టుకున్న దరఖాస్తులను అధికారులు పరిష్కరించి పూర్తి చేయలేదన్నారు ఈనెల 8వ తేదీన బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి కార్మికుల ఆధ్వర్యంలో వెళ్లి వెంటనే సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్కు, డిసిఎల్ఓ. మెమోరాండం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డి సత్య నందం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబానికి చెక్కు అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపల్ కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి తాటి కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.15వేల చెక్కును మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య అందజేశారు. గీత కార్మికుడు శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి తీవ్రంగా గాయపడి చికిత్స పొందాడు. తాటి కార్పొరేషన్ చైర్మెన్ బుర్ర వెంకటేశం సహకారంతో శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం మంజూరైందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం నాయకులు మెల్కాపురి శ్రీకాంత్ గౌడ్, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, గీత పారిశ్రామిక సంఘం మాజీ అధ్యక్షుడు బుర్ర యాదయ్య గౌడ్, గుండగోని రామచంద్ర గౌడ్, కారుపోతుల వెంకన్న గౌడ్, మెరుగు యాదగిరి, బుర్ర లచ్చయ్య, బైరు నర్సయ్య, బీసు యాదగిరి, కోల శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

'ఎన్నికల స్టంట్ అంకెల గారడి బడ్జెట్'

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ అంకెల గారడి ఎన్నికల స్టంట్ బడ్జెట్ మాత్రమేనని బీజేపీ పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ పట్టణ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.గత శాసనసభ ఎన్నికలలో రైతుకు లక్ష వరకు రుణమాఫీ చేస్తానని ఎన్నికల హామీ ఇచ్చి ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షులు ఉరిమల్ల రామ్మూర్తి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి, తాటికొండ పరమేశ్వర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు కాంపెల్లి నారాయణరెడ్డి, సైదులు, దేవిరెడ్డి నాగిరెడ్డి,కడియం సతీష్ పాల్గొన్నారు.

మా భూములు ఇచ్చేది లేదు.. సర్వే ఆపకపోతే ప్రాణాలు తీసుకుంటాం

- **ట్రిబుల్ ఆర్ సర్వే కోసం వచ్చిన అధికారులను అడ్డుకున్న బాధిత రైతులు**
- **మార్కెట్ విలువ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్**



నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

'ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం మా భూములు ఇచ్చేది లేదు. తరాల నుండి సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం తీసుకోవాలని నిర్ణయిస్తే ఆత్మహత్యలు చేసుకుంటాం. కోట్ల విలువ చేసే భూములను లక్షల్లో పరిహారం చెల్లించడమేంటి' అని ట్రిబుల్ ఆర్ రోడ్డు సర్వేకు వచ్చిన అధికారులను చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెం, తూర్పు గూడెం, సింగరాయ చెరువు, కుంట్ల గూడెం, నేలపట్ల గ్రామాలకు చెందిన బాధిత రైతులు అడ్డుకొని నిరసన తెలిపారు. తెలంగాణ రైతు సంఘం రైతుల ఆందోళనలకు మద్దతుగా నిలిచింది. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూర్గు కృష్ణారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం కోట్ల విలువ చేసే భూములను లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి తీసుకోవడం అన్యాయమని అన్నారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. తరాలుగా భూమిని నమ్ముకుని బతుకుతున్న కుటుంబాలు రోడ్డు నిర్మాణంలో ఉన్న భూమి మొత్తాన్ని కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వీధిన పడే పరిస్థితి నెలకొందని అన్నారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్చాలన్నారు. రైతుల ఆందోళనతో సర్వే కోసం వచ్చిన రెవెన్యూ అధికారులు తిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు వెంకటరెడ్డి, బాలకృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, భోగయ్య, జంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిర్మల, భారతమ్మ, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాకతో చీదెళ్ల జాతరకు పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంగళవారం విచ్చేయడంతో భక్తుల రాకతో జాతర పోటెత్తింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలని, ప్రాంతాలను బట్టి నిర్వహించే జాతరలు ప్రజలను ఐక్యంగా ఉంచడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. అంతకు ముందు జాతరకు హాజరైన మంత్రికి పిఎసిఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో డీజే బాజాబజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. దేవతలకు పట్టు వస్త్రాల సమర్పించడానికి విచ్చేసిన మంత్రికి పురోహితులు కుంభమేళతో స్వాగతం పలికి ఆలయంలోకి ప్రవేశింపజేశారు. అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాదిభిక్షం, ఆలయ కమిటీ చైర్మెన్ మోదుగు నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ దాచేపల్లి భరత్, సర్పంచులు చెన్నూ శ్రీనివాసరెడ్డి, ధరావత్ భిక్షం, నాయకులు కొండమీదగోవిందరావు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కీర్తి వెంకట్రావు, సోషల్ మీడియా కీర్తి యలమంచయ్య, పందుల నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-మోత్కూర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి 125వ జయంతి సందర్భంగా మంగళవారం మోత్కూర్‌లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు బోడ భాస్కర్, మెంట నర్సింహ, వి.నరేష్, జనార్దన్ సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసికోల్లాసం

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు యోగా చేయడం వల్ల ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం ఉంటారని మల్లికార్జున్ హైస్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని మల్లికార్జున్ హైస్కూల్ విద్యార్థినులు పల్లం మోక్షిత, పల్లం రక్షితలు ఇటీవల హైద్రాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఆదియోగ పరమేశ్వరి యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవేర్నెస్‌పై నిర్వహించిన యోగా పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించారు. మంగళవారం ఆ పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చారి పాల్గొన్నారు.

ఇండ్లు, స్థలాల పట్టాలున్నవారికి ప్లాట్లు కేటాయించాలి

నవతెలంగాణ - భువనగిరి

107 సర్వే నెంబర్లు పట్టాలున్న వారికి వెంటనే ప్లాట్లు కేటాయించాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ కొలుపుల కమలాకర్ డిమాండ్ చేశారు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ప్రదర్శనతో వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2009లో ఇందిరమ్మ రెండవ విడత లబ్ది దారులకు, 49 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు ,పాట్లను సర్వే నెంబర్ 107, హౌస్సినాబాద్ నందు కేటాయించి 12 సంవత్సరాలైయన ఇంత వరకు లబ్దిదారులకు లబ్ది చెందక పోవడం సిగ్గు చేటు అన్నారు. విషయాన్ని కలెక్టర్ సత్పతి పమేలా దృష్టికి తీసుకువెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల మాదగిరి, చింతకాయల ఉపేందర్ , బెండ అంజనేయులు, సిద్ధికి, బీసుకుంట్ల బాలమణి, కె.పావని,బి. మంజుల, ఎం.డి సాబెర్, నల్లవెల్లి కృష్ణ వేణి, నాగమణి, మంజుల, కొరుబోతు సత్యానారాయణ పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ ఏపూరు గ్రామం మండలం ఆత్మకూర్ఎస్ మంగళవారం సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు.ఎన్నికల అధికారులుగా వి.ఆనంద్, షేక్ బడేసాబ్ వ్యవహరించారు.అధ్యక్షులుగా గుండ్లపల్లి వెంకన్న, ఉపాధ్యక్షులుగా చింతల సత్తయ్య, కార్యదర్శిగా గంగరబోయిన వీరయ్య, డైరెక్టర్లుగా గుండ్లపల్లి ఎంకన్న, కుంట సోమయ్య, దేవులపల్లి కోటయ్య, ఆడెపు వెంకన్న, గుండ్లపల్లి చంద్రమ్మ, గంగరబోయిన పద్మ ఎన్నికయ్యారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ లో చేరికలు

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -నార్కట్ పల్లి

తెలంగాణలో సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు మంగళవారం కేతపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బీఆర్ఎస్ లో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు పార్టీలో చేరిన వారిలో బొల్లేపల్లి రమేష్ వార్డు సభ్యులు బొల్లేపల్లి చంద్రయ్య,ఎడ్ల అబ్బులు, పెరికె గిరి బాబు, సూరారపు కృష్ణయ్య, వంటేపాక వెంకటయ్య, కుమ్మరి ఉపేందర్, బొల్లేపల్లి ఉపేందర్ తదితరులు ఉన్నారు

విద్యా వ్యవస్థ పటిష్టం కెసిఆర్ లక్ష్యం

నకిరేకల్ : గ్రామీణ ప్రాంతాలలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని ఒగోడు గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా రూ. 77 లక్షలతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నడిగూడెం గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. పేద వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రాజకీయాల కతీతంగా కేసీఆర్ కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు అబ్బ గోని విజయలక్ష్మి శ్రీనివాస్, మాద నాగరాజు, ఒగోడు ఎస్ఎంసి చైర్మెన్ రంగు వీరయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సోమ యాదగిరి పాల్గొన్నారు.



ముత్యాలమ్మ తల్లి జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులు

- వసతులు లేక ఇబ్బందులు పడిన భక్తులు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంరామన్నగూడెం తండాలో వెలిసిన సుంకిశాల ముత్యాలమ్మ జాతరకు మంగళవారం వైభవంగా జరిగింది.భక్తులు భారీగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఉదయం ఊరేగింపుగా అభిషేకం నిర్వహించారు. మంగళవాయిద్యాలు నడుమ భారీగా కదిలివచ్చిన భక్తుల పూజలు అందుకుంటూ ఊరేగింపుగా వచ్చారు అడుగడుగున భక్తులు అధికసంఖ్యలో ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని పసుపు, కుంకుమ, చీరలు, కొబ్బరికాయలు, ప్రసాదాలు సమర్పించారు భారీగా కదలి వచ్చిన భక్తులతోప్రభల ఊరేగింపులో నాగార్జునసాగర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎటు రెండు కిలోమీటర్లమేర భక్తులు నిలిచారు. ముత్యాలమ్మ జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండాసాగర్ సిఐ నాగరాజ 50 మంది పోలీస్ సిబ్బంది ,ముగ్గురు ఎస్ఐ లతో భద్రతా ఏర్పాట్లు చేశారు. నాగార్జున సాగర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసు వారు చర్యలు తీసుకున్నారు

తాగునీళ్లు లేక ఇబ్బందులు

సుంకిశాల ముత్యాలమ్మ జాతరలో కనీసం తాగునీళ్లు దొరకక ఇబ్బందులు పడ్డారు.రెండు మినీవాటర్‌ట్యాంక్‌లు ఉన్న వాటికి ఒక్కొక్కటే నల్లా వుండడంతో తాగునీటికోసం భారీగా లైన్ కట్టాల్సిన పరిస్థితి కలిగింది.మహిళకు బాత్ రూములు లేక పోవడంతో చాలా ఇబ్బందులు పడ్డారు.షెడ్ నిర్మాణపనులు పూర్తి కాకపోవడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. పెద్దవూర మండలం రామన్నగూడెం తాండవద్ద వెలిసిన సుంకిషాల ముత్యాలమ్మ జాతరకు కాంగ్రెస్ యువజన నాయకులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమావత్ శంకర్‌నాయక్, హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,అశోక్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, ఆంజనేయులు,ఆర్పీనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ చినానాయక్, సల్ల అంజిరెడ్డి, ఆలయపూజారి రమావత్ మోహన్‌నాయక్, పాతనబోయిన సంతోష్‌కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పగడాలనాగరాజు, సల్ల హనుమంత్‌రెడ్డి, నాగేశ్వరావునాయక్, బాణాల సంతోష్‌రెడ్డి, మేకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా

నవతెలంగాణ-దేవరకొండ

పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారు పాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్‌ఎంపీపీ చింతపల్లి సుభాష్, టీవీఎన్.రెడ్డి, హనుమంతు వెంకటేష్‌గౌడ్,రాజవర్ధన్‌రెడ్డి, పంచా యతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రమాబాయ్ అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-డిండి

రమాబాయి అంబేద్కర్ జయంతిని మండల్ కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల్ అధ్యక్షులు ఎలిమినేటి వెంకట్ ద్రావిడ్,సీనియర్ నాయకులు భూషిపాక చంద్రయ్య, ముడి లింగమయ్య, దేవరకొండ డివిజన్ మహిళా కన్వీనర్ బి సహాని, సోషల్ మీడియా ఇన్‌చార్జి పేర్ల మహేష్, మండలబహుజన్ సమాజ్ ఉపాధ్యక్షులు యండి. మోహిన్, సహాయకార్యదర్శి కామేపల్లి రామకృష్ణ, ముడి శ్రీను పాల్గొన్నారు.

9న ఇంటర్వ్యూలు

దేవరకొండ : మైనారిటీ కార్పొరేషన్ రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లకు ఈ నెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు బ్యాంకర్స్ తో ఇంటర్వ్యూలు ఉంటాయని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తెలిపారు.దరఖాస్తు చేసుకొని ఇంటర్వ్యూలకు వచ్చేవారు ఒరిజినల్ ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, కులధ్రువీకరణ సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, రేషన్ కార్డు, తీసుకుని మున్సిపల్‌ఆఫీస్‌కు రావాలని కోరారు.

జిల్లా గిరిజనసంక్షేమ కార్యాలయంలో ఏఓను సస్పెండ్ చేయాలని వినతి

నవతెలంగాణ-దేవరకొండ



నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గిరిజన సంక్షేమ కార్యాలయంలో పనిచేస్తున్న అవినీతి ఏవోను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఆకారపు నరేష్ ,ఖమ్మంపాటి శంకర్ మాట్లాడారు.జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎండి. జాఫర్ కలెక్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారన్నారు.వెంటనే అతన్ని సస్పెండ్ చేయించాలని డిమాండ్ చేశారు.జిల్లావ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న నేపథ్యంతో గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వాలంటీర్లను నియమించొద్దన్నారు.ఇతను ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా విద్యావాలంటీర్ల నియమాకంలో సీనియార్టీ పాటించకుండా డబ్బులకు ఆశపడి ఇతరుల దగ్గర డబ్బులు తీసుకుని ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారనివిమర్శించారు.గిరిజన విద్యార్థుల విదేశీ చదువులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకంలో భాగంగా ఒక్కొక్క గిరిజన విద్యార్థి చదువుల కోసం రూ. 20 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో వారికి సహాయం చేయకుండా డబ్బుల కోసం పీడిస్తూ విద్యార్థుల ఫైలు ముందుకు పంపకుండా డబ్బులు ఇవ్వకుంటే విద్యార్థి ఎలిజబిలిటీ కాలేదు అంటూ గిరిజన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఏవో జాఫర్ పై సమగ్ర విచారణ చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. గిరిజన వసతి గృహంలో పనిచేస్తున్న పార్ట్ టైం వర్కర్లను, కాంట్రాక్టు వార్డెన్ ,దగ్గర డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే రెన్యువల్ చేస్తూ, డబ్బులు ఇవ్వని వారిని మానసికంగా పీడిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఏవో పై చర్యలు తీసుకునే విధంగా పై అధికారులకు సూచించాలని కోరారు. అవినీతి ఏవో పై జిల్లా కలెక్టర్ కమిషనర్ కార్యాలయంకు సరెండర్ చేసినప్పటికీ ప్రభుత్వాన్ని మరియు ప్రభుత్వ అధికారులను కోర్టు స్టేలతో స్వయంగా జిల్లా కలెక్టర్ ను కూడా ఇబ్బందుల గురి చేస్తున్న ఏవోను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్ నాయక్, బుడీగ వెంకటేష్, సంతోష్ ,శ్రీను, జాను, రాహుల్ ,శ్రావణ్, ఉన్నారు.



మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఈదలగూడెంలో మంగళవారం మహిళాసంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలను అక్రమాలను అరికట్టాలన్నారు.స్త్రీ లేనిది సమాజము లేదన్నారు.మహిళల పట్ల వివక్ష చూపకూడదని సూచించారు.చట్టాలు పకడ్బందీగా అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలన్నారు.కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరశురాములు మాట్లాడుతూ మహిళలు అన్నిట్లల్లో ముందుండి ముందుకు సాగుతున్నారని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద ప్రభుత్వం మహిళల పట్ల వివక్షత చూపుతూ మహిళలను వంటింటికే పరిమితం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లంపల్లి పాపారావు పాల్గొనగా అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా ఎస్.కె సుల్తానా బేగం ఉపాధ్యక్షులుగా ఎస్.కె ఫాతిమా బాణావత్ కమల ప్రధాన కార్యదర్శిగా సూదిని కలమ్మ, సహాయ కార దర్శిగా జలపాల సంధ్య, రాములమ్మ, రమణ, వెంకటమ్మ, దుర్గమ్మలను ఎన్నుకున్నారు.

ట్రాక్టర్ ట్రాలీకి డీసీఎం ఢీకొని డ్రైవర్ మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై ఎలాంటి సిగ్నల్స్ లేకుండా నిర్లక్ష్యంగా ఆగి ఉన్నట్రాక్టర్ ట్రాలీ నీ డీసీఎం ఢీకొని డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బొడిగ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం శాలిగౌరారం మండలం భైరవుని బండ, గ్రామానికి చెందిన దండ నరేందర్ రెడ్డి (42) సోమవారం సాయంత్రం తన యొక్క డీసీఎం లో సిమెంట్ దిమ్మలను చిట్యాలలో లోడ్ చేసుకుని నల్గొండకు వెళుతుండగా మార్గమధ్యలో ఎల్లారెడ్డి గ్రామ శివారులో నార్కట్ పల్లి-అద్దంకి రహదారి పైన హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో సాయంత్రం రోడ్డుపైన ఎలాంటి సిగ్నల్స్ లేకుండా ట్రాక్టర్ ట్రాలీ ఆపారు. ప్రమాదవశాత్తు డీసీఎం ట్రాక్టర్ ట్రాలీ కి ఢీకొట్టింది. దీంతో డ్రైవర్ దండ నరేందర్ రెడ్డి



క్యాబిన్‌లో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం. ఎల్ బి నగర్ కామినేని హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతునికిభార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని భార్యదండ శైలజ మంగళవారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన ఎన్జీ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నాగార్జున ప్రభుత్వ కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు అగ్ని వీర్ -ఆర్మీ లో ఉద్యోగాలు సంపాదించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గన్ శ్యామ్ తెలిపారు. మంగళవారం విద్యార్థులను అభినందించారు. రాష్ట్రంలో డిగ్రీ చదువుతూ కళాశాల నుంచి 25 మంది విద్యార్థులు అగ్ని వీర్ కి ఎంపిక కావడం, ఎక్కువగా ఎన్‌సీసీ విద్యార్థులు ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్ని వీర్ మొదటి రిక్రూట్మెంట్ లోనే ఎన్జీ కళాశాల నుండి ఎక్కువ మంది విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం ప్రసన్న కుమార్, యాదగిరి రెడ్డి, దుర్గాప్రసాద్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నవీన్, యాదగిరి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అందించాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని మహిళా ప్రాంగణం సమీపంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు వెంటనే కేటాయించాలని బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జిలు నకిరేకంటి కార్తీక్ గౌడ్, వంటపాక యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం బిఎస్పీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ రోడ్డులో ని కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే ఇంట్లో ఉన్న నలుగురు, ఐదుగురు కుటుంబాలు చిన్న చిన్న ఇరుకు గదులలో ఉంటు జీవనం సాగిస్తున్న నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోనల్లగొండ నియోజకవర్గం అధ్యక్షులు దున్న లింగస్వామి, జోనల్ మహిళా కన్వీనర్ ఇంద్రపల్లి కవిత, జిల్లా అధికార ప్రతినిధి వినోద్ చారి, జిల్లా మైనారిటీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పాషా, నియోజకవర్గ కార్యదర్శి పందిరి సైదులు, కోశాధికారి రుద్రాక్షి యాదయ్య, నల్లగొండ మండల అధ్యక్షులు రాపర్తి నగేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా వార్షిక మహోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని గోపలాయపల్లి లో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం వార్షిక మహొూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసులభద్రాచలం ఉప సర్పంచ్ యాట సైదులు, అర్చకులు జానకి రామ శర్మ, ఉత్తర పల్లి నరసింహాచార్యులు, భీష్మచారి , చైర్మన్ వెంకట నర్సింహా రెడ్డి, , , గాలి ఆంజనేయులు, గుండాల జితేందర్ రెడ్డి, గుత్త కృష్ణ రెడ్డి,దార యాదయ్య, మచ్చ కృష్ణ,సారయ్య. జీపి. సిబ్బంది: పాల్గొన్నారు.

సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి

నవతెలంగాణ-హాలియా

చారెడు జీతంతో బారెడు కష్టం చేస్తున్నామని,ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మా సమస్యలపై స్పందించి కనీస వేతనం రూ.26,000 ఇచ్చే విధంగా చర్చించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే నోముల భగత్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడ్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలీస్ సాంబయ్య మాట్లాడుతూ మూడు సంవత్సరాలు సర్వీస్ ఉన్న ప్రతి గ్రామపంచాయతీ కార్మికులకు రెగ్యులర్ చేయాలని కోరారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబంలో ఇతరులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈనెల 12న జనగామలో జరిగే పాదయాత్రకు గ్రామపంచాయతీ కార్మికులు అధికసంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు రమేష్, సురేష్, సర్వయ్య, వెంకన్న, అంజయ్య ఆంజనేయులు, రాములు, లక్ష్మమ్మ, పార్వతమ్మ తదితరులు ఉన్నారు.

అక్రమంగా దర్గా నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం చెరువులో అక్రమంగా దర్గా నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని చిట్యాల తహసిల్దార్ కు వినతిని అందజేశారు. భారతీయ జనతా పార్టీ చిట్యాల మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. మహాలింగేశ్వర స్వామి దేవస్థాన భూమి సర్వే నెంబర్ 13లో 44 ఎకరాల 8 గుంటల భూమి ఉందని వార్డు కు చెందిన కన్నెబోయిన మహాలింగం యాదవ్ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

సుంకిశాల ముత్యాలమ్మ తల్లి నీ దర్శించుకున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం రామన్నగూడెం తండా వాసుల ఆహ్వానం మేరకు ముత్యాలమ్మ జాతరకు విచ్చేసిమంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈయన వెంటబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ పెద్దవూర ఎంపీపీ అనురాధ సుందర్ రెడ్డి తిరుమలగిరి సాగర్ ఎంపీపీ అంగోత్ భగవాన్ నాయక్ పెద్దవూర సర్పంచ్ నడ్డిలింగయ్య చింతపల్లి సర్పంచ్ సంజీవ్ రెడ్డి తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యాడవెల్లి దిలీప్ రెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త పాండురంగారెడ్డి నిడమనూరు పి ఏ సి ఎస్ చైర్మన్ కేవీ రామారావు ఇండ్లకోటవారి గూడెం సర్పంచ్ రమణ నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ మాజీ వైస్ ఎంపీపీ బుర్రి రాంరెడ్డి బి ఆర్ ఎస్ జిల్లాజిల యూత్ నాయకులు గౌరు శ్రీనాథ్ పెద్దవూర మండల్ నాయకులు రవి నాయక్ కుంటిగొర్ల రాజశేఖర్ శ్రీను నాయక్ వినోద్ నాయక్ ముత్యాలమ్మ యూత్ అధ్యక్షులు రమేష్ నాయ నాయకులు నరేష్ నాయక్ పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ : గ్రామాల్లో ఉత్సవాలు గ్రామ ఐక్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.మండలంలోని సుంకిశాలతండాలో ముత్యాలమ్మ తల్లి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, మాజీ సర్పంచులు శంకర్‌నాయక్, రోషిరెడ్డి,జాల పాపయ్య. బొల్లిగొర్ల ఎల్లయ్య. గ్రామ శాఖ అధ్యక్షులు రమావత్ భీమా, కొడావత్ హనుమంత్,యుగంధర్, సోమయ్య, లక్పతినాయక్, పాల్తి శంకర్ పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకూ మేనమామ అయిన కేసీఆర్

నవతెలంగాణ-నిడమనూరు

పేదింటి ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ మేనమామ అయ్యారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన సుమారు రూ.9.70 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ,జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి,జిల్లా నాయకులు చేకూరి హనుమంతరావు, వైస్‌చైర్మెన్ మెరుగురామలింగయ్య, వైస్ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీపీ సలహాదారుడు బొల్లంరవి,మండల ప్రధానకార్యదర్శి నల్లబోతు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెద్దమామయాదయ్య, ఎంపీటీసీలు సత్యనారాయణ,సంతోష్, సర్పంచులు మహేష్, రమేశ్, బ్రహ్మాన్న, ఆర్వ స్వాతి, మహిళా మండల అధ్యక్షురాలు కళావతి, కోఆప్షన్ సభ్యులు సలీమ్,మేరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

విద్యారంగానికి సరిపోని కేటాయింపులు

నవతెలంగాణ-డిండి

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు సంతృప్తికరంగా లేవని టీఎస్‌యూటీఎఫ్ మండలఅధ్యక్షులు గంధమల్ల రామారావు అన్నారు.అంకెలుగా చూస్తే (2022-23లో రూ.16043 కోట్లకు గాను ఈ సంవత్సరం 19093 కోట్లు) రూ 3000 కోట్లు అదనంగా కేటాయించారే కానీ శాతంగా చూస్తే 6.57శాతం గత సంవత్సరానికి మించలేదన్నారు.గత బడ్జెట్ లను పరిశీలించినపుడు కేటాయించిన మొత్తం ఖర్చు చేయటం లేదన్నారు. బడ్జెట్‌లో కనీసం 20 శాతం విద్యారంగానికి కేటాయించాలని కోరారు.






జేఈఈ మెయిన్స్ పలితాల్లో కెవిఎల్ఎన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రతిభ కనబరిచారు.కళాశాలకు చెందిన బి రాకిన్, ఏ.సైవిశ్వ ఆర్.అఖిల, ఎస్.ఇందు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు ఆర్ అఖిల 95.5, ఏ శఇశ్వ 93.3, ఎస్.ఇందు 90.3, ఏం శ్రీజ 93.8, బి రాఖిన్ 92 శాతం సాధించారని తెలిపారు వీరితో పాటు మరో 20 మంది జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించినట్లు చెప్పారు జిల్లాలోని అత్యధిక అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు ప్రతివతలు వచ్చిన విద్యార్థులను ఆయనతోపాటు డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, పీఎల్ఎన్.రెడ్డి,చైతన్యలు అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన తెలంగాణ బడ్జెట్

నవతెలంగాణ-పెద్దవూర

ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆత్మగౌరవాన్ని తెలంగాణ బడ్జెట్ దెబ్బ తీసిందని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ సక్రునాయక్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2,90,396 లక్షల కోట్లలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకు బిచ్చం వేసినట్లుగా కేవలం 6220 కోట్ల కేటాయించడం సిగ్గుచేటన్నారు. కమిషన్లు వచ్చే శాఖలకే నిధులు కేటాయించి కార్పొరేట్ వారికి తోడీ పెట్టడానికి 2023-24 బడ్జెట్ ఉందన్నారు.అన్ని వర్గాలకు న్యాయం చేయకపోతే తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని తెలిపారు

'ప్రగతి' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఐఐటి, జేఈఈ (మెయిన్స్) ఫలితాలలో ఉత్తమ పర్సెంటేజీలు పొంది జాతీయస్థాయిలో గుర్తింపు సాధించారు. కళాశాలకు చెందిన బి.శివ 98.95 పర్సంటేజీ సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. జె .గణేష్ 95.14, వి.సిరి 93.77, ఆర్.చరణ్ ప్రకాష్ 93.04, కే యశ్వంత్ 92.11, ఎస్.నికిత 90.77, వై.శ్రీకీర్తి 90.18 పర్సంటేజ్‌లను సాధించారు. ఉత్తమ పర్సంటేజీలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మెన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు ఏ .నాగేందర్ బాబు, ఎన్.శశిధర్ రావు, చందా శ్రీనివాస్, పైళ్ల రమేష్ రెడ్డి తదితరులు అభినందించారు.



కిశోర బాలికలకు శిక్షణ : సీడీపీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రం -నల్గొండ కిశోర బాలికల ఎస్ఏజీ నాన్ న్యూట్రిషన్ స్కీంలో శిక్షణ ఇస్తున్నట్టు సీడీపీఓ మమత తెలిపారు.కిశోర బాలికలకు 14 నుండి 18 సంవత్సరాల వయసు గల బాలికలకు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచితంగా ,మిర్యాలగూడ మండలం లో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.మిర్యాలగూడ మండలంలో ఒక్కొక్క కోర్సులో 25 మందికి అవకాశం ఉంటుందని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆసక్తి కలిగిన కిశోర బాలికాలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించి, తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.టైలరింగ్ కోర్సు-25 మందికి 45 రోజుల వ్యవధి-8 వ తరగతి అర్హత అని, బ్యూటీషియన్ - 25 మందికి 30 రోజుల వ్యవధి-8 వ తరగతి అర్హత ఉన్నదని చెప్పారు. అర్హుల వివరములు అందిన వెంటనే శిక్షణ తేదీలు తెలియజేస్తామన్నారు.శిక్షణకు హాజరయ్యే సమయంలో బాలికల విద్యార్హత,కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డ్ జీరాక్స్, 4 ఫొటోలు సమర్పించాల్సి ఉంటుందన్నారు.



ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో ఈనెల 12వ తారీకు ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్ టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జగదీష్ సాయి చందు నవీన్ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వపెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్స్ ఎస్టీవోలో అందజేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ ఉద్యోగం విరమణ పొందిన ఉద్యోగులందరూ 2022-2023 సంవత్సరానికి జీవించు ఉన్నట్లు లైఫ్ సర్టిఫికెట్స్ ఎస్‌టీఓ కార్యాలయంలో ఫిబ్రవరి 28వ తేదీ లోపు అందజేయాలని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, తాడిశెట్టి నర్సింహ,అంకం చంద్రమౌళి తెలిపారు.మంగళవారం ప్రభుత్వం పెన్షనర్స్ భవనంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వని పక్షంలో ఏప్రిల్ నెల నుండి పెన్షన్ నిలుపుదల చేస్తారని తెలిపారు.ఇప్పటికీ అందజేయని వారు వెంటనే ఎస్‌టీఓ కార్యాలయంలో అందజేయాలని, లేకుంటే దేవరకొండ పెన్షనర్స్ భవనానికి వచ్చి ఫారం పూర్తి చేసి ఎస్‌టీవోలో అందజేయాలని కోరారు.

శక్తికేంద్రం మీటింగ్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మున్సిపాలిటీ పరిధిలోనిరాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో మంగళవారం బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షుడు కూరల శ్రీను అధ్యక్షతన, పార్టీ జెండా ఎగరవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చేపూర్ రవీందర్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. నకరేకల్ నియోజకవర్గం కాషాయమయం కావాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ మాట్లాడారు. నియోజకవర్గంలో 25వ తేదీ వరకు నిర్వహించే శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్లను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కో కన్వీనర్ మాడూరి ప్రభాకర్ రావు, పట్టణ ఇన్చార్జి, దళిత మూర్చ జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహాలింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె ఎంకన్న, కోల స్వామి పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలు ఫిబ్రవరి 14 ,15 వ తేదీలలో నల్గొండ పట్టణంలో నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ తెలిపారు మంగళవారం పట్టణంలోని మేకల లింగయ్య భవనంలో నిర్వహించిన ఆ సంఘం విస్తృత స్థాయి సమావేశంలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో యువజన రంగానికి నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నిటిని భర్తీ చేయాలన్నారు యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జిట్ట రమేష్ వడ్డగాని మహేష్ డివైఎఫ్ఐ నాయకులు సంకీ తిరుపతి వీసం రాజు రాపోలు గణేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యానిధికి దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

విద్యా సంవత్సరం 2022 - 23 కు సంబంధించి బీసీ, ఈబీసీ విద్యార్థులు విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పిజి) ఉన్నత చదువులు అభ్యసించడానికి మహాత్మ జ్యోతిబాపూలే విదేశీ విద్యానిధి పథకం ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు బీసీ సంక్షేమ శాఖ అధికారిని పుష్పలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు నేటి నుండి మార్చి 1వ తేదీలోగా telanganaepass. cgg. gov. in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 35 ఏండ్ల లోపు వయసు కలిగిన విద్యార్థులు, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల లోపు కలిగి ఉండాలని, ఇంజనీరింగ్, వైద్యం, సైన్స్, మేనేజ్మెంట్, వ్యవసాయం, నర్సింగ్, సామాజిక శాస్త్రాల డిగ్రీ లలో 60 శాతం మార్కులు సాధించిన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తులను బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో పరిశీలించి విద్యార్థులను ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వారు ఎంపిక చేసుకున్న యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజును రెండు విడతల్లో స్కాలర్‌షిప్ గా మంజూరు చేస్తారని పేర్కొన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించడం పట్ల హర్షం

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం

నవతెలంగాణ-నల్గొండ

బడ్జెట్‌లో దాదాపు 20,000 కోట్లు విద్యా రంగానికి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌వీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ ఆర్థిక మంత్రి హరీష్ రావు, మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున మాట్లాడుతూ గతంలో లేని విదంగా రాష్ట్రంలో గురుకుల పాఠశాలల ను స్థాపించి నాణ్యమైన విద్య అందిస్తూ కార్పొరేట్ తరహాలో ఉచిత విద్య ను అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంజియూ అధ్యక్షులు మైనం యుగందర్, బి ఆర్ ఎస్ యు నల్గొండ టౌన్ ఇంచార్జి ప్రణీత్, జిల్లా నాయకులు కత్తుల వర్మ,బాలాజీ నాయక్, కోటేష్, నాగరాజు, శంకర్, శివ, గణేష్, మనోహర్, శ్రీకాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రతిష్టాత్మకమైనది

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్రంలో 'కంటి వెలుగు' ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.మంగళవారం మండలంలోని తుంగతుర్తి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించి మాట్లాడారు.మండలవ్యాప్తంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలన్నారు. అన్నారు.అనంతరం సుంకిశాల ముత్యాలమ్మ జాతరలో అమ్మవారికి పట్టు వస్త్రాలు ముత్యాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మార్కెట్ చైర్మన్ జువాజి వెంకటేశ్వరు,వాసుదేవుల సత్యనా రాయణరెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ మెండే సైదులు విష్ణుప్రియ, సర్పంచులు శ్రీను, శంకర్,మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య, రాజేశ్ నాయక్, కోఆప్షన్‌సభ్యులు షేక్ బషీర్, శ్రీకర్,కిషన్‌నాయక్,మునిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

